నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శనివారం 14-12-2019 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 119 | పేజీలు: 4 | వెల: రూ.1/-

100కి ఫోన్ చేస్తే.. 8 నిమిషాల్లో చేరుకుంటారు : సీపీ అంజనీ కుమార్

హైదరాబాద్, డిసెంబర్ 13: పెట్రోలింగ్ వాహన సిబ్బంది పనితీరుపై నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో నగర పోలీసు కమిషనర్ అంజనీ కుమార్ సమీక్షించారు. ఈ సందర్భంగా సీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వాల్లు డయల్ 100కి ఫోన్ చేయండి అని సూచించారు. డయల్ 100కి ఫోన్ చేసిన 8 నిమిషాల్లో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుంటారని తెలిపారు. ప్రజాసేవ, భద్రత కోసమే పోలీసులు ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. నగర పరిధిలోని కోటి మంది ప్రజలకు భద్రత కల్పించడమే తమ లక్ష్యమని సీపీ ఉద్ఘాటించారు. పోలీసు శాఖలో సంస్కరణలో చేపట్టి ప్రజలకు చేరువయ్యామని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం నూతన సంవత్సరంలో మరింత ముందుకెళ్దాం అని సీపీ అంజనీ కుమార్ పెట్రోలింగ్ సిబ్బందికి పిలుపునిచ్చారు.

రాహుల్ వ్యాఖ్యలపై..దద్దరిల్లిన పార్లమెంట్

- క్షమాపణలు చెప్పాలని బీజేపీ ఎంపీల పట్టు
- రాహుల్ క్షమాపణలు చెప్పాల్సిందే
- కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్, స్మృతి ఇరానీ
- సభను నిరవధిక వాయిదా వేసిన స్పీకర్

న్యూఢిల్లీ,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ చేసిన 'రేప్ ఇన్ ఇండియా' వ్యాఖ్యలతో శుక్రవారం లోక్‌సభలో దుమారం చెలరేగింది. రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలంటూ బీజేపీ ఎంపీలు డిమాండ్ చేశారు. శుక్రవారం సభ ప్రారంభం కాగానే బీజేపీ ఎంపీలు రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. భారత మహిళ రేప్ చేయబడాలి అని చరిత్రలో మొదటిసారిగా ఓ నాయకుడు గట్టిగా పిలుపునిచ్చాడని, ఇదేనా దేశ ప్రజలకు రాహుల్‌గాంధీ ఇచ్చేమెసేజ్ అంటూ కేంద్రమంత్రి స్మృతీ ఇరానీ ప్రశ్నించారు. మేకిన్ ఇండియాను అత్యాచారాలతో పోలుస్తూ ఓ రాజకీయ నేత వ్యాఖ్యలు చేయడం చరిత్రలో ఇదే తొలిసారి అని అన్నారు. ఇదేనా రాహుల్ దేశ ప్రజలకిచ్చే సందేశం అని ప్రశ్నించారు. 'దేశంలో ప్రతి పురుషుడు రేపిస్ట్ కాదు. ఆయన వ్యాఖ్యలు దేశాన్ని అవమానించేలా ఉన్నాయి. 50ఏళ్లు వస్తున్నా ఎలా మాట్లాడాలో రాహుల్‌కు తెలియడం లేదని దుయ్యబట్టారు. గాంధీ కుటుంబం నుంచి వచ్చిన ఓ వ్యక్తి, ఎంపిగా ఉంటూ ఇలా వ్యాఖ్యలుచేస్తారా అని మహిళా ఎంపిలు మండిపడ్డారు. వారంతా లేచి నిలబడి రాహుల్ క్షమాపణలు చెప్పాలని నినదించారు. బిజెపి ఎంపీ లాకెట్ ఛటర్జీ ఈరోజు లోక్ సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన 'రేప్ ఇన్ ఇండియా' వ్యాఖ్యలపై మండిపడ్డారు. లోక్ సభలో ఆమె మాట్లాడుతూ? 'మేక్ ఇన్ ఇండియా అని మోదీ పిలుపునిచ్చారు.. కానీ, రాహుల్ గాంధీ మాత్రం రేప్ ఇండియా అని అంటున్నారు. అంటే అత్యాచారం చేయాలని ప్రతి ఒక్కరికీ ఆయన పిలుపునిస్తున్నారు. ఇది భారత మహిళలతో పాటు భారత మాతాను అవమానించడమే' అని వ్యాఖ్యానించారు. కాగా, కాంగ్రెస్ లోక్ సభపక్ష నేత అధీర్ రంజన్ చౌదరి కూడా ఇటీవల లోక్ సభలో మాట్లాడుతూ 'మేక్ ఇన్ ఇండియా నుంచి భారత్ మెల్లిగా రేప్ ఇన్ ఇండియా దిశగా వెళ్తోంది' అని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అయితే రాహుల్ వ్యాఖ్యలను డీఎంకే, కాంగ్రెస్ సమర్థించాయి. రాహుల్ వ్యాఖ్యల్లో తప్పేమీ లేదని డీఎంకే ఎంపీ కనిమోళి తెలిపారు. ప్రధాని మేక్ ఇన్ ఇండియా అని చెప్పారని, దాన్ని మేము గౌరవించామని, అయితే ఇప్పుడు దేశంలో జరగుతున్నది ఏంటీ అని కనిమోళి ప్రశ్నించారు. అదే రాహుల్ చెప్పాలనుకున్నాడని అన్నారు. దురదృష్టవశాత్తూ మేక్ ఇన్ ఇండియా జరగడం లేదని, దేశంలోని మహిళలపై అత్యాచారాలు జరగుతున్నాయని ఆమె అన్నారు. ఇది ఆందోళన కలిగించే విషయమని కనిమొళి అన్నారు. అయితే సభలో అధికార,విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొనడంతో సభను స్పీకర్ మధ్యాహ్నం 12గంటల వరకు వాయిదా వేశారు. అనంతరం ప్రారంభమైన సభలో బీజేపీ ఎంపీలు రాహుల్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రధాని మోదీ మేకిన్ ఇండియాను ప్రోత్సహిస్తున్నారని, దాని వల్ల దేశం ఎగుమతుల రాజధానిగా మారుతుందన్నారు. అంతేగాక.. ఉద్యోగావకాశాలు కూడా మెరుగుపడుతాయని, అలాంటి మేకిన్ ఇండియాను అత్యాచారాలతో పోల్చడం చాలా విచారకరమని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే వ్యక్తులకు నైతికంగా సభలో ఉండే హక్కు లేదని, ఇలాంటి నేతలను సభకు ఎన్నుకోకూడదని రాజ్‌నాథ్ అన్నారు. అనంతరం బీజేపీ మహిళా ఎంపీలు రాహుల్ క్షమాపణలు చెప్పాల్సిందేనని నినాదాలు చేశారు. దీంతో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితి ఏర్పడటంతో స్పీకర్ వారించారు.అందుకు ప్రతిగా కాంగ్రెస్ తదితర విపక్షాలు నినాదాలు ప్రారంభించడంతో సభలో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదు ..పత్రికల్లో నిత్యం రేప్ వార్తలే

మేక్ ఇన్ ఇండియా ఎక్కడికి పోయిందన్న రాహుల్
క్షమాపణలు చెప్పాల్సింది ప్రధాని మోడీ అని డిమాండ్

న్యూఢిల్లీ,డిసెంబర్13 (ఆర్ఎన్ఎ) :జార్ఖండ్‌లో ఎన్నికల ర్యాలీలో చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సమర్థించుకున్నారు. మేకిన్ ఇండియా కాదు.. రేప్ ఇన్ ఇండియా అని చేసిన వ్యాఖ్యలపై మరోసారి ఆయన స్పందించారు.

లోక్‌సభ నిరవధిక వాయిదా అనంతరం బయటకు వచ్చిన రాహుల్ మీడియాతో మాట్లాడారు. తాను చేసిన వ్యాఖ్యల పట్ల క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. తన వ్యాఖ్యలు సరైనవే అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ మేకిన్ ఇండియా గురించి మాట్లాడుతుంటారని, ఎవరైనా మేకిన్ ఇండియా వార్తల కోసం పేపర్ ఓపెన్ చేస్తే ఆ వార్తలు కనిపించడం లేదన్నారు.

ఆ వార్తల స్థానంలో మనం ఏం చూస్తున్నాం.. రేప్ వార్తలు చూస్తున్నామని రాహుల్ అన్నారు. పేపర్లలో కోకోల్లలుగా రేప్ వార్తలు వస్తున్నాయని.. అందుకే ఇది మేకిన్ ఇండియా కాదు.. రేప్ ఇన్ ఇండియా అని వ్యాఖ్యానించానని రాహుల్ సమర్థించుకున్నారు. తాను కాదు క్షమాపణలు చెప్పాల్సింది.. మోదీ అని రాహుల్ చెప్పారు. ఎందుకంటే ఈశాన్య రాష్ట్రాల్లో మంట రాజేసినందుకు, భారత ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసినందుకు మోదీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు.

సుప్రీంలో నిర్భయ తల్లి ఇంప్లీడ్ పిటిషన్

వెంటనే ఉరిశిక్షకు పాటియాలో కోర్టులో వినతి
18కు వాయిదావేసిన కోర్టు..వేచి చూస్తామన్న నిర్భయ తల్లి
ఉరి అమలుకు తీహార్ జైల్లో అధికారుల కసరత్తు

న్యూఢిల్లీ,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): నిర్భయ దోషుల్లో ఒకడైన అక్షయ్ కుమార్ సింగ్ సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయడంతో ఇప్పుడు, అక్షయ్ రివ్యూ పిటిషన్‌లో ఇంప్లీడ్ అయ్యేందుకు అనుమతి ఇవ్వాలని నిర్భయ తల్లి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. శిక్ష అమలులో ఆలస్యంపై పిటిషన్ వేస్తామని నిర్భయ తల్లి తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఇంప్లీడ్ పిటిషన్ వేసేందుకు సీజేఐ ఎస్ఏ బొబ్డే అనుమతించారు. ఈ నెల 17న సుప్రీంకోర్టు పిటిషన్లను విచారించనుంది. నిర్భయ దోషులకు వెంటనే ఉరిశిక్ష అమలు చేయాలని కోరుతూ నిర్భయ తల్లిదండ్రులు ఢిల్లీ పటియాలా హౌస్ కోర్టులో పిటిషన్‌ను దాఖలు చేశారు. పిటిషన్‌పై విచారణను ఈ నెల 18కి కోర్టు వాయిదా వేసింది. నిందితుల్లో ఒకడైన అక్షయ్ కుమార్ సింగ్ రివ్యూ పిటిషన్ ఈ నెల 17న సుప్రీంకోర్టులో విచారణ ఉండడంతో తదుపరి విచారణను 18కి వాయిదా వేసింది కోర్టు. అయితే ఈ నెల 16నురిశిక్ష అమలు చేస్తారన్న వార్తలపై స్పష్టత రావాల్సి ఉంది.నిర్భయ నిందితులపై డెత్ వారెంట్ ఇష్యూ చేయాలని కోరుతూ ఆమె తల్లిదండ్రులు ఢిల్లీ సెషన్స్ కోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారించిన జస్టిస్ సతీశ్ కుమార్ అరోరా.. ఈ నెల 18కి కేసును వాయిదా వేశారు. వాయిదాపై నిర్భయ తల్లి మాట్లాడుతూ.. నిందితులకు శిక్ష విధించాలంటూ ఏడేళ్లుగా పోరాడుతున్నామని.. మరో వారం నిరీక్షిస్తామ్ననారు. డిసెంబర్ 18న నిందితులకు డెత్ వారెంట్ ఇవ్వాల్సిందేనని కోర్టును కోరారు. ఇకపోతే నిర్భయ నిందితుల ఉరిశిక్ష అమలు సర్వత్రా చర్చనియాంశం అవుతోంది. ఇలాంటి నేరాలకు పాల్పడ్డవారికి క్షమాభిక్ష ఉండకూడదని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ గతంలోనే తేల్చి చెప్పారు. 2012 డిసెంబర్‌లో నిర్భయపై అత్యంత పాశవికంగా అత్యాచారం జరిపి ఆమె మృతికి ఆరుగురు కారణమయ్యారు. ఈ నేరానికి పాల్పడ్డ వారిలో ఒకరు చనిపోగా.. మరొకరు జువైనల్. దీంతో మిగిలిన నలుగురికి ఉరిశిక్ష అమలు కానుంది. మరోవైపు నిర్భయ హత్యాచార ఘటనలో నలుగురు దోషులకు ఏకకాలంలో ఉరిశిక్షను అమలు చేసేందుకు తీహార్ జైలు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఒకే ఉరి కొయ్యకు నలుగురి మెడలకు వేర్వేరు తాళ్లతో కట్టి ఒకేసారి ఏకకాలంలో ఉరిశిక్ష విధిం చాలని తీహార్ జైలు అధికారులు నిర్ణయిం చారు. ఇలా నలుగురు దోషులను ఏకకా లంలో ఉరి తీయడం మొట్టమొదటిసారి కానుండటం విశేషం. నిర్భయ హత్యాచారం కేసులో దోషులు ముకేశ్, పవన్ గుప్తా, వినయ్ శర్మ,అక్షయ్ కుమార్‌సింగ్ లకు త్వరలో ఉరిశిక్ష అమలు చేయనున్నారు. ఈ కేసులో నలుగురు దోషులకు ఉరి కొయ్యపై ఉరితాళ్లు కట్టి ఏకకాలంలో ఉచ్చు బిగుసుకునేలా తీహార్ జైలులో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఒకవేళ నలుగురిలో ఎవరైనా ఒక్క దోషి అనా రోగ్యానికి గురైనా, స్పృహ తప్పి పడిపోయినా, వారి ఉరిశిక్ష నిలిపివేస్తారు. ఉరిశిక్ష అమలుకు ముందు రెండు సార్లు ట్రయల్ నిర్వహించనున్నారు. ఉరికొయ్య నలుగురు దోషుల బరువును ఆపుతుందా లేదా అనేది కూడా జైలు అధికారులు పరిశీలి స్తున్నారు. ఈ ఉరిశిక్ష అమలుకు తీహార్ జైలులో కొందరు అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. 2012 డిసెంబరు 16 రాత్రి ఢిల్లీలోని ఒక బస్సులో నిర్భయను ఆరుగురు గ్యాంగ్ రేప్‌చేసి తీవ్రంగా గాయపరిచారు. 13 రోజుల తర్వాత నిర్భ య సింగపూర్ ఆస్పత్రిలో కన్నుమూసింది.

జపాన్ ప్రధాని భారత పర్యటన రద్దు!

న్యూఢిల్లీ, డిసెంబర్ 13: పౌరసత్వ సవరణ బిల్లును నిరసిస్తూ ఈశాన్య రాష్ట్రాలు అట్టుడికిపోతున్నాయి. అసోంలో అయితే ఆందోళనలు మరింత ఉధృతమయ్యాయి. ఈ నేపథ్యంలో జపాన్ ప్రధాని షింజో అబే తన భారత పర్యటనను రద్దు చేసుకున్నట్లు ఆ దేశ మీడియా వర్గాలు వెల్లడించాయి. జపాన్ ప్రధాని షింజో అబే.. షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15(ఆదివారం) నుంచి 17వ తేదీ వరకు భారత్‌లో పర్యటించాలి. పర్యటనలో భాగంగా అసోం రాజధాని గువాహటిలో 15వ తేదీన భారత ప్రధాని నరేంద్ర మోదీ, జపాన్ ప్రధాని షింజో అబే సమావేశం కావాల్సి ఉంది.అయితే గువాహటిలో పౌరసత్వ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ స్థానికులు ఆందోళనలు చేపట్టిన నేపథ్యంలో షింజో అబే తన పర్యటనను వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ వార్తలపై భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రవీశ్ కుమార్ స్పందిస్తూ.. షింజో అబే పర్యటన రద్దుపై తమకు ఎలాంటి సమాచారం లేదని స్పష్టం చేశారు. పౌరసత్వ బిల్లుకు వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళనలు.. ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికే బంగ్లాదేశ్ హోంమంత్రి అసద్ జ్జమన్ ఖాన్, విదేశాంగ మంత్రి ఏకే అబ్దుల్ మూమెన్ తమ భారత పర్యటనలను రద్దు చేసుకున్నారు.

చరిత్రలో నేటినిజం



కం॥ వక్రతలను సరిజేయ-న
వక్రపరాక్రమము మోడ వరభాయుంధై
వి క్రమముగ దేశములో
చక్రమ్మును త్రిప్పినాడు సంజయ గాంధీ!!

(డిసెంబర్ 14 సంజయ్ గాంధీ జననం)

-రాధశ్రీ

సెల్: 9494481210

కేరళ తరహాలో జర్నలిస్టులకు పెన్షన్

-రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన హెచ్‌యూజే

హైదరాబాద్,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): కేరళ తరహాలో జర్నలిస్టులందరికీ పింఛన్ ఇవ్వాలని, దానికోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని హెచ్‌యూజే రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. హెచ్‌యూజే కార్యవర్గ సమావేశం గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథులుగా టీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, సీనియర్ జర్నలిస్ట్ మూర్తి హాజరయ్యారు. హెచ్‌యూజే అధ్యక్షుడు చం ద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జర్నలిస్టుల సంక్షేమం, వృ త్తిపరంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. వెల్ఫేర్ ఫండ్ వినియోగంపై జర్నలిస్టులకు అవగాహన కల్పించాలని, జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో హెచ్‌యూజే కార్యదర్శి నిరంజన్, ఉపాధ్యక్షులు బీవీఎన్ పద్మరాజు, నాగవాణి, సర్వేశ్వర్‌రావు, కార్యనిర్వా హక కార్యదర్శి మధుకర్, సంయుక్త కార్యదర్శులు యోగేశ్వర్‌రెడ్డి, శివశంకర్, బ్రహ్మానందం, మణిమాల, భీష్మాచారి, రాజశేఖర్, రాజేందర్, వినోద్, శ్రీనివాస్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

జార్ఖండ్‌లో దారుణం

ఇద్దరు బాలికలపై అత్యాచారం హత్య

రాంచీ,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): వంట చెరుకు కోసం వెళ్లిన ఇద్దరు అమ్మాయిలను అడవిలో చంపిన సంఘటన జార్ఖండ్‌లోని చత్ర జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 15 సంవత్సరాల వయసు గల ఇద్దరు బాలికలతో మైనర్ బాలుడు వంట చెరుకు కోసం అటవీ ప్రాంతానికి వెళ్లాడు.

పిల్లలు సాయంత్ర వరకు రాకపోవడంతో గ్రామస్థుల సహాయంతో తల్లిదండ్రులు అటవీలో గాలించారు. వాళ్ల ఆచూకీ దొరకకపోవ డంతో పిపర్ వర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చారు. పోలీసులు అటవీ ప్రాంతానికి చేరుకొని తీవ్రంగా గాయపడి స్పృహలేని బాలుడిన పోలీసులు గుర్తించి ఆస్పత్రికి తరలించారు. బాలుడి దొరికిన స్థలానికి కొద్దీ దూరంలో బాలికల మృతదేహాలు కనిపించాయి. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సోనూ మోచి అనే వ్యక్తి అటవీలో పండ్లు ఫలాలు లభిస్తాయిని వారిని అటవీ లోపలికి తీసుకెళ్లాడు. అనంతరం బాలుడిపై దాడి చేసి ఇద్దరు అమ్మాయిలపై అత్యాచారం చేసి హత్య చేసినట్టు పోలీసులు అనుమానిసున్నారు. బాలుడిని నుంచి వాంగ్మూలం తీసుకొని సోనూను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు.

అగ్నిపర్వతం పేలుడులో ఆరు మృతదేహాలు లభ్యం

వెల్లింగ్‌టన్,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): న్యూజీలాండ్ దేశంలో ఇటీవల అగ్ని పర్వతం పేలిన ఘటనలో మృతదేహాలు వెలుగుచూస్తున్నాయి. న్యూజీలాండ్ దేశంలోని వైట్ ఐర్లాండ్‌లో గత వారం జరిగిన అగ్నిపర్వతం పేలుడు ఘటనలో ఆరుగురి మృతదేహాలను శుక్రవారం ఉదయం మిలటరీ అధికారులు, పోలీసులు కనుగొన్నారు. అగ్నిపర్వతం పేలినపుడు 47 మంది అక్కడ ఉండగా అందులో 14 మంది మరణించారని న్యూజీలాండ్ అధికారులు చెప్పారు.

12 మంది లావా కింద పడి కాలిపోయారు. ఈ ఘటనలో 21 మంది తీవ్రంగా గాయపడగా వారిని ప్రత్యేక బర్న్ యూనిట్లలో చికిత్స చేయిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన ఏడుగురిని మెరుగైన చికిత్స కోసం ఆస్ట్రేలియా దేశానికి పంపించారు. న్యూజీలాండ్ దేశంలోని వైట్ ఐర్లాండ్ ప్రాంతంలో తరచూ అగ్నిపర్వతాలు పేలుతున్నాయి. ఈ దీవులను ప్రతిఏటా పదివేలమంది పర్యాటకులు సందర్శి స్తుంటారని న్యూజీలాండ్ అధికారులు చెప్పారు.

కొత్తగా ఆరు విమానాశ్రయాల ఏర్పాటు

ప్రభుత్వ ప్రతిపాదనలపై అథారిటీ పరిశీలన

హైదరాబాద్,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): తెలంగాణలో కొత్తగా ఆరు విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో అనేకమార్లు సిఎంకెసిఆర్ ఈ ప్రతిపాదనలు చేశారు.

నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, నల్లగొండ,కరీంనగర్‌లలలో వీటిని ఏర్పాటు చేయాలన్నప్రతిపాదన తెచ్చారు. ఈ మేరకు ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సూత్రపాయ అంగీకారం తెలుపుతూ ఏరియల్ సర్వేకు సిద్ధమవుతోంది. రన్‌వే, ఏటీసీ, చుట్టుపక్కల ప్రాంతాలు, భూమి నాణ్యత తదితర అంశాలను రిమోట్ సెన్సింగ్, జీఐఎస్ మ్యాపింగ్ ద్వారా గుర్తిస్తారు. ప్రయాణికుల సౌలభ్యం, రవాణా అవసరాల దృష్ట్యా నిజామాబాద్, మాహబూబ్‌నగర్, భద్రాది కొత్తగూడెం, వరంగల్ జిల్లా, ఆదిలాబాద్ నగరశివారులో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. విమానాశ్రయం ఏర్పాటు చేసే ప్రాంతాలలో తెలంగాణ ప్రభుత్వం భూసేకరణ కూడా చేశారు. కాగా రైట్ సంస్థ సర్వే జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా, అవే ప్రతిపాదనలను ఏఏఐకి పంపారు. దీనిపై ఇప్పుడు జాతీయ విమానాశ్రాయాల సంస్థ సర్వేను నిర్వహించనుంది.

రైతుల సంఘటితమే

రైతు సమన్వయ సమితి లక్ష్యం

- అన్నదాతను రాజుగా చూడాలన్నదే కేసీఆర్ ధ్యేయం
- రైతుబంధు లాంటి పథకం దేశంలో ఎక్కడాలేదు
- ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డి
- రైతు సమన్వయ సమితి అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరణ
- పాల్గొన్న పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు

హైదారాబాద్, డిసెంబర్13(ఆర్ఎన్ఎ) : రైతుల సంఘటితమే రైతు సమన్వయ సమితుల లక్ష్యమని, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ సమితుల ధ్యేయమని రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని రైతు సమన్వయ సమితి కార్యాలయంలో సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వరరెడ్డి బాధ్యతలు స్వీకరించారను. ఈ కార్యక్రమానికి మంత్రులు మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్‌రావు, జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీలు శేరి సుభాష్‌రెడ్డి, నాయిని నర్సింహారెడ్డిలతో పాటు పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. రైతును రాజు చేయడమే సీఎం కేసీఆర్ సంకల్పం అని అన్నారు. రైతుబంధు లాంటి పథకం దేశంలో ఎక్కడా లేదని, రైతుల శ్రేయస్సు కోసం సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రైతులను సంఘటితం చేయడమే రైతు సమన్వయ సమితి లక్ష్యమని పల్లా తెలిపారు.

తెలంగాణ 60శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలు తమకు కూడా కావాలని ఇతర రాష్ట్రాలు.. ఆయా ప్రభుత్వాలను అడుగుతున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును సీఎం కేసీఆర్ శరవేగంగా పూర్తి చేశారని పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే 45వేల చెరువులలో పూడిక తీశామని, కోటీ 25 లక్షల ఎకరాలకు నీరివ్వడం ఖాయమన్నారు. ప్రస్తుతం రైతులు మార్కెట్ పరంగా ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు. పంటకు గిట్టుబాటు ధర రావడం కోసం మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తామని, ఏ పంట పండించాలి? ఎక్కడ అమ్ముకోవాలి? అనే అంశాలను రైతే నిర్ధారించే విధంగా రైతు సమన్వయ సమితి కృషి చేస్తుందని వివరించారు. అనంతరం మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల నిర్ణయాల కారణంగా వ్యవసాయ రంగం దెబ్బతిన్నదని, కేసీఆర్ సీఎం అయ్యాకే వ్యవసాయంపై అసక్తి చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో 60శాతం మంది వ్యవసా యంపై ఆధారపడి ఉన్నారని, అందుకనుగుణంగా బ్జడెట్‌లో సగానికిపైగా నిధులను ఆ రంగానికే కేటాయించారని తెలిపారు. రైతుల కోసం ప్రవేశపెట్టిన పథకాలను ఇతర రాష్ట్రాల రైతులు అడిగే పరిస్థితి వచ్చిందని ప్రశంసించారు. కాళేశ్వరం ద్వారా నీళ్లు, ఎరువులు, విత్తనాలు సకాలంలో అందిస్తున్నా లాభాలు రావాలంటే గిట్టుబాటు ధరలతో పాటు రైతులకు బేరమాడే శక్తి రావాలని అభిప్రాయపడ్డారు. హుజూర్‌నగర్ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి రైతు సమన్వయ సమితి అధ్యక్షుడిగా కూడా విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నాయిని మాట్లాడుతూ.. తెలంగాణ రైతులు అదృష్టవంతులని పేర్కొన్నారు. రైతుకు న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకుంటున్న సీఎం కేసీఆర్ రైతు లోకానికి ఆదర్శంగా నిలిచారన్నారు.

బీహార్ నుంచి తీహార్ జైలుకు 10ఉరితాళ్లు

- ఒక్కో ఉరితాడు బరువు 1.5కిలోలు

పాట్నా,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): నిర్భయ కేసులో నిందితులను త్వరలోనే ఉరి తీస్తారని వార్తలు వస్తున్నాయి. దీంతో వారిని ఉరి తీసేందుకు జైలు అధికారులు ఉరి తాళ్లు సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం బీహార్ లోని బక్సర్ జైల్లో 10 ఉరితాళ్లు తయారు చేయించారు. మెత్తని దూదితో తయారు చేసిన తాళ్లను తీహార్ జైలుకి అధికారులు పంపనున్నారు. ఉరితాళ్లను 7వేల 200 దారాలతో తయారు చేశారు. ఇందుకు 16అడుగుల తాడు అవసరమైంది. తాళ్లను మృదువుగా ఉంచడానికి తగినంత తేమ వాడారు. ఈ 10తాళ్లను తీహార్ జైలుకి పంపే పనిలో అధికారులు ఉన్నారు. 2012 డిసెంబర్ 16న నిర్భయ ఘటన జరిగింది. ఈ కేసులో నలుగురు దోషులను ఉరి తీయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. కాగా, పార్లమెంటుపై దాడి కేసులో 2013లో అఫ్జల్ గురుని ఉరి తీశారు. అప్పుడు బక్సర్ జైలు నుంచే ఉరితాడు తెచ్చారు. అదే చివరి సారి. ఇప్పుడు మరోసారి 10 ఉరితాళ్లు పంపాలని బక్సర్ జైలుకు ఆదేశాలు అందాయి. ఉరి తాళ్లను సిద్ధం చేయాలని పాట్నాలోని జైలు ప్రధాన కార్యాలయం నుండి ఆదేశాలు వచ్చాయని బక్సర్ జైలు సూపరింటెండెంట్ విజయ్ అరోరా తెలిపారు. ఒక్కో ఉరితాడు 1.5 కిలోల బరువు ఉంటుందన్నారు. ఒక్కో ఉరి తాడు తయారు చేడానికి రూ.1,120 ఖర్చవుతుందని వివరించారు. విభజనకు ముందు నుండి బక్సర్ జైలు ఉరి తాడులను తయారు చేసింది. ఇక్కడి భూమి పత్తి సాగుకు అనువుగా ఉంటుంది. దీంతో ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేశారు. ఈ పట్టణం గంగా నది ఒడ్డున ఉంటుంది. దాంతో నాణ్యమైన పత్తి వస్తుంది. పైగా పత్తిలో తేమ శాతం కూడా ఎక్కువ. దీంతో ఉరి తాళ్లు తయారు చేయడానికి ఇక్కడి పత్తి కరెక్ట్ గా సరిపోతుందని అధికారులు వివరించారు. బక్సర్ లో మంచి ఉరి తాళ్లను తయారు చేయడం ఎప్పటి నుంచో సాంప్రదాయంగా వస్తోంది. ఈ కారణంగానే బక్సర్ తాళ్లకు ప్రాధాన్యత పెరిగింది. జైలుశిక్ష అనుభవిస్తున్న 10మందికి ఉరి తాళ్లను చేసే ట్రైనింగ్ ఇస్తామని, ఆ బృందమే తాళ్లను తయారు చేస్తుందని, అయితే మరణశిక్షలు తగ్గడంతో ఉరి తాళ్లకు అంతగా డిమాండ్ లేదని, అయినా మేము మా ఫ్యాక్టరీ యూనిట్‌ను నిర్వహిస్తామని, దుస్తులను తయారు చేస్తామని బక్సర్ జైలు సూపరింటెండెంట్ తెలిపారు. 4.5 మందం, 29 మిమీ పొడవు ఉంటుంది. 1,800 దారా లతో.. ఒక్కొక్కటి 16 అడుగుల పొడవు గల ఉరితాడును తయారు చేసాయి. ఒక్కోతాడు 150 కిలోల బరువున్న వ్యక్తి భారాన్ని మోస్తుందని బక్సర్ జైలు సూపరి ంటెండెంట్ తెలిపారు. స్వాతం

ప్రమాదం అంచుల్లో జీవితం...

నేటినిజం
శనివారం 14-12-2019

ఈ పరుగు పందాల జీవితంలో అంతటా మనకు కనిపించేది వేగమే.. ఈ వేగానికి కారణం సమయపాలన లేకపోవడం. సమయం తక్కువుంటే పరుగులు తప్పనిసరి. అదే సకాలంలో బయలుదేరితే పరుగులతో పనిలేదు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలను నడిపేవారు వేగం తప్ప భద్రతను పాటించకపోవడంతో లేనిపోని ప్రమాదాలను తేలికగా కొని తెచ్చుకుంటున్నారు. అతివేగం, నిర్లక్ష్యంతో కొన్నిసార్లు ప్రాణాలే తీసుకుంటున్నారు. గతంలో ఇంటికో సైకిల్ ఉండేది. ఇపుడు ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ ఒక్కొక్క మోటరు సైకిల్ ఉంటోంది. సైకిల్ కూడా సరిగా నడపడం రాని యువత డబ్బులిచ్చి లైసెన్సులు కొనుక్కొని తెలిసీ తెలియక డ్రైవ్ చేయడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. పల్లెలు, పట్టణాలు నగరాలనే తేడా లేకుండా అన్ని చోట్లా రహదారులు అధ్వాన్నంగా ఉండటంతో ప్రమాదాలు అధిక సంఖ్యలో చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా కార్ల ప్రమాదాల కంటే ద్విచక్రవాహన దారులు ప్రమాదానికి గురవుతుండటం గమనార్హం. ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 34 లక్షల మంది మరణిస్తున్నారు. అందులో 14 లక్షల మంది హెల్మెట్ ధరించి ఉంటే తమ ప్రాణాలను కాపాడుకునేవారు. మోటారు వాహనాల ప్రమాదాలను పరిశీలిస్తే ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉంది. వాహనదారులు శిరస్త్రాణం ధరించడం లేదా సీటుబెల్ట్ వాడటం వల్ల ప్రాణాలు దక్కే అవకాశాలుంటాయని విశ్లేషకుల అభిప్రాయం.

నేడు ద్విచక్రవాహనదారులు తప్పనిసరి శిరస్త్రాణం ధరించాలని రవాణాశాఖ కఠినమైన నిబంధనలను అమలు చేస్తోంది. అయితే హెల్మెట్లను ధరించేందుకు ఇప్పటికీ చాలా మంది విముఖత చూపుతున్నారు. వాహన ప్రమాదాలు ఆందోళనకరంగా పరిణమించడంతో సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలతో దేశం అంతా దద్దరిల్లింది. అన్ని రాష్ట్రాలలో కట్టుదిట్టమైన చట్టాలను అమలు చేస్తున్నారు. హెల్మెట్ ధరించకుంటే ఎంవి యాక్ట్ ప్రకారం వెయ్యిరూపాయల జరిమానా విధిస్తున్నారు. ఈ జరిమానా విధింపులలో రాష్ట్రాలవారీ వ్యత్యాసం ఉన్నా గతంలో మాదిరి తప్పించుకునే పరిస్థితి అయితే లేదు. అదే నిబంధన కింద రెండోసారి పట్టుబడితే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయవచ్చు. పదే పదే నిబంధనలను ఉల్లంఘిస్తే గనక జరిమానా, జైలుశిక్ష విధించడంతోపాటు డ్రైవింగ్‌లైసెన్స్ కూడా రద్దు చేసేలా చట్టంలో సవరణలు తీసుకువచ్చారు. డ్రైవింగ్ లైసెన్సులు లేని వ్యక్తికి వాహనాన్ని ఇస్తే యజమానిపై కూడా కేసులు నమోదు చేసేందుకు నిబంధనలను కఠినతరం చేశారు. మన దురదృష్టం ఏమిటంటే మన ప్రభుత్వాలు కూడా మనలాగే ఉన్నాయి. ఈ రోజు ఉన్నంత విధానం రేపు ఉండదు. రేపున్నది మరుసటి రోజుకి మచ్చుకు కూడా కనిపించదు. ఏదైనా ప్రమాదం జరిగితే ఈ నిబంధనలు రావడం, కొన్నాళ్లకు వాటికే తెలియకుండా అవి మాయమైపోవడం చూస్తుంటే ఎవరికీ దేనిపైనా ఒక నిబద్ధత లేదనిపిస్తుంది. ఏది ఏమయినా ప్రాణం మనది. కాపాడుకోవలసిన బాధ్యత కూడా మనదే..!!

భారీగా పడిపోతున్న ఉల్లిగడ్డ అమ్మకాలు

ధరలు పెరగడంతో వాడకం తగ్గించిన ప్రజలు

వ్యాపారాలు సాగడం లేదని వ్యాపారుల ఆందోళన

హైదరాబాద్,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): ఉల్లిగడ్డ ధరలు భగ్గుమంటున్నాదానిని ప్రజల చెంతకు తీసుకుని వచ్చే ప్రయత్నాలు జరగడం లేదు. ఇక లాభం లేదనుకున్న ప్రజలు తమ వినియోగాన్ని తగ్గించుకున్నారు. ఇప్పటికే హోటళ్లలో దీనిని తగ్గించారు. ధరలు అమాంతం పెరగడంతో ఉల్లిగడ్డ వినియోగం తగ్గి అమ్మకాలు తగ్గాయి. సామాన్య ప్రజలు ఉల్లిగడ్డను వాడేందుకు జంకుతున్నారు. ఉల్లిగడ్డ సైజు బట్టి ధర పలుకుతుంది. చిన్న సైజు ఉల్లి గడ్డని సైతం సాధారణ ప్రజలు వాడే స్థాయిలో దాని ధర లేకపోవడం గమనార్హం. పేడుగా పిలువబడే చిన్న సైజు ఉల్లి ధర కిలోకు 60,70 రూపాయలకు చేరడంతో ప్రజలు కొనలేకపోతున్నారు. మరోవైపు ఉల్లిగడ్డ ధరలు అమాంతం పెరుగుతున్నందున దాని వినియోగం బాగా తగ్గి అమ్మకాలు పడిపోయాయి. పది రూపాయలకు కిలో ఉల్లిగడ్డ లభించినపుడు బాగా వినియోగించడంతో మార్కెట్లో అమ్మకాలు సైతం బాగానే ఉండేవి. ప్రస్తుతం చిన్న సైజు ఉల్లి కిలోకు 40 రూపాయలకు చేరడం, మీడియం సైజుది 80 రూపాయల వరకు, పెద్ద సైజుది వంద రూపాయలకు చేరడంతో మామూలు ప్రజలు దానిని వినియోగించేందుకు జంకుతున్నారు. ధరలు పెరగడంతో పెట్టుబడి ఎక్కువ పెట్టాల్సి వస్తుందని అధిక ధరలకు తెచి?చనా అమ్మక పోవడంతో పాడై నష్టాలు వస్తున్నాయని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామూలు సైజు ఉల్లి గడ్డ ధరలు 80 నుంచి వంద రూపాయలకు చేరడంతో కొనలేక పోతున్నామని వాపోతున్నారు. ధరలు అడ్డగోలుగా పెరుగుతున్నాయి. ఉల్లి ధర వింటుంటే భయమేస్తుంది. ధరలు పెరిగినందున వాడకం తగ్గించాం. ఉల్లి ధరలు అదుపు చేసి సాధారణ ప్రజలకు అందబాటులో ఉండే విధంగా చూడాలని కోరుతున్నారు. సుమారు నాలుగు నెలలుగా ఉల్లిగడ్డ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. రోజుకో ధరకు అమ్మకాలు సాగుతున్నాయి. మామూలుగా చిన్న సైజు ఉల్లి గడ్డ ధర పది రూపాయల లోపు ఉంటుండగా మీడియం సైజు ఉల్లిగడ్డ కిలో ధర పది రూపాయలకు లభించేది. నాలుగు నెలల క్రితం పది రూపాయలు పలికిన ఉల్లి గడ్డ 15 నుంచి 20 రూపాయలకు పెరిగి ఆపై రోజు రోజుకు పెరుగుతూనే ఉంది. హోల్‌సేల్ ధరలు పెరగడంతో స్థానిక వ్యాపారులు సైతం పెంచాల్సి వస్తుందని అంటున్నారు. ఉల్లిగడ్డ ధరను తాము ఏమాత్రం నిర్ణయించ లేమని స్తానిక వ్యాపారులు అంటున్నారు. హోల్‌సేల్ మార్కెట్‌లోనే ఉల్లిగడ్డ ధరలు పెరిగాయి. రోజురోజుకూ ధరలు పెరుగుతున్నాయి. ధరలు బాగా పెరగడంతో ప్రజలు తక్కువ కొనుగోలు చేస్తున్నందున అమ్మకాలు పడిపోయాయని వ్యాపారులు కూడా వాపోతున్నారు. ఉల్లిగడ్డ ధరలను ప్రభుత్వం అదుపు చేసేందుకు చర్యలు తీసుకోవాలి. సాధారణ ప్రజలు వాడే స్థితిలో లేనంత ఎత్తుకు ఉల్లి ధరలు చేరాయి. ఉల్లిగడ్డ హోల్‌సేల్ వ్యాపారులు వారిష్టమున్న రీతిలో ధరను పెంచుతున్నారు. దీంతో సామాన్య ప్రజలకు ఆర్థికంగా భారమై వాడడం ఇబ్బందిగా మారింది. అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేకుంటే వాడకం తగ్గి అమ్మకాలు మరింతగా పడిపోతాయని వ్యాపారులు వాపోతున్నారు.

అత్యాచార ఘటనలతో మారుతున్న వైఖరి

మహిళల్లో ఆత్మరక్షణ విద్యలపట్ల ఆసక్తి

పోలీస్ శాఖ ద్వారా శిక్షణా తరగతులు

హైదరాబాద్,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): దిశ ఘటనతో పాటు వరంగల్,ఆదిలాబాద్ జిల్లాల్లో ఘటనలతో మహిళల్లో ఇప్పుడు అభద్రతా భావం నెలకొంది. తమను తాము రక్షించుకోవడమెలా అన్న ఆలోచన బయలుదేరింది.అమ్మాయి ఇంటి నుంచి బయటకు వెళ్లిదంటే తిరిగి ఇంటికి వచ్చే వరకూ తల్లిదండ్రులు ఆందోళన చెందుతూనే ఉన్నారు. నిర్భయ, అభయ చట్టాలు.. ఫోక్సో కేసులు ఎన్ని నమోదు చేసినా రోజురోజుకూ విశృంఖలత్వం పెరుగుతూనే ఉంది. మహిళల భద్రత కోసం షీటీమ్స్‌లాంటివి ఏర్పాటు చేసినా వారిచ్చే భరోసా సరిపోవడం లేదు. దీంతో పోలీసులు కూడా మహిళలు రఓణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై హెచ్చరికలు చేస్తున్నారు. అలాగేకరాటే లాంటివి నేర్చుకోవాలని సూచిస్తున్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఇప్పటికే కొన్నిచోట్ల శిక్షణ కార్యక్రమాలుచేపట్టింది. ఇటీవల పెద్దపల్లి జిల్లాలో గవర్నర్ తమిళసై పర్యటన సందర్భంగా కూడా అక్కడ మహిళలకు శిక్షణ పట్ల ఆసక్తి కనబర్చారు. ప్రస్తు సమాజంలో రోజూ ఎక్కడో ఓ చోటా బాలికలు, మహిళలపై అత్యాచారాలు, వేధింపులు, హత్యలు జరుగుతూనే ఉన్నాయి.. ఎన్ని కఠిన శిక్షలు అమలు చేసినా.. సత్వర న్యాయం కలిగేలా చర్యలు తీసుకున్నా మార్పులు రావడం లేదు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిశ ఉదంతం నేపథ్యంలో మరోసారి మహిళలు, విద్యార్థినుల భద్రత అంశం తెరపైకి వచ్చింది. నేరం జరిగిన తర్వాత దాన్ని శిక్షలు అమలు చేసేకంటే నేరం జరగకుండా చూసుకోవడం మంచిదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో పోలీసుశాఖ ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. భద్రత కార్యక్రమం ద్వారా జిల్లాలోని విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అలాగే అనుమానస్పద వ్యక్తులు, నిబంధనలు పాటించకుండా వాహనాలు నడుపుతున్నవారిని గుర్తిస్తోంది. ఇందుకోసం కార్డెన్ సర్చ్‌లను కూడా ముమ్మరంగా నిర్వహిస్తోంది. జిల్లాల్లోని విద్యార్థులకు సాయంత్రం వేళల్లో మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ కూడా ఇప్పిస్తున్నారు. సమాజంలోని మృగాళ్ల నుంచి స్త్రీలు తమనుతాము రక్షించుకునేందుకు ఇది ఎంతగానో ఉపకరిస్తుందని పోలీసుశాఖ వర్గాలు చెబుతున్నాయి. సమాజంలో మాటేసి ఉన్న మృగాళ్ల నుంచి తమనుతాము రక్షించుకోవడానికి స్త్రీలకు ఆత్మరక్షణ తెలిసి ఉండాలనేది కొన్నాళ్లుగా బలపడుతోంది. పోలీసులు విద్యార్థులతో అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్న సమయంలో కొందరు విద్యార్థినులు తమకు ఆత్మరక్షణ విద్యలో శిక్షణ ఇప్పించాలని, తద్వారా తాము ధృడంగా ఉండగలుతామని చెబుతున్నారు. శారీరక, మానసిక ధృడత్వంతోపాటు అనుకోని ఘటనలు జరిగినప్పుడు మార్షల్ ఆర్ట్స్ విద్యార్థినులకు ఎంతగానో ఉపయోగపడుతోందని పోలీసుశాఖ అధికారులు చెబుతున్నారు. ఆత్మరక్షణ కోసం విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ అవసరమన్న అభిప్రాయం కూడా వస్తోంది. దీంతో ఇలాంటి శిక్షణ ఈ మధ్య పెరిగింది. పలు జిల్లాల్లో ఇది జరుగుతోంది. విద్యార్థినులకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడనుందడంలో సందేహం లేదు.పోలీసుశాఖ మాత్రమే విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇస్తే సరిపోదని, పాఠశాలల్లోనూ ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కొన్నేళ్ల క్రితమే పాఠశాలల్లో విద్యార్థినుల ఆత్మరక్షణ కోసం కరాటే తరగతులను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే పలుచోట్ల ఇప్పటికీ ఈ శిక్షణ తరగతులు సరిగా అమలుకావడం లేదనే అభిప్రాయం ఉంది. కేవలం పోలీసుశాఖ, విద్యాశాఖ మాత్రమే కాదు.. తల్లిదండ్రులు కూడా దీన్ని ఒక బాధ్యతగా తీసుకున్నప్పుడే విద్యార్థినులు స్వీయరక్షణ పొందుతారు.

యూపీలో రోడ్డు ప్రమాదం.. ఆరుగురు మృతి

లక్నో, డిసెంబర్13(ఆర్ఎన్ఎ): ఉత్తరప్రదేశ్‌లోని బహ్రాయిచ్ జిల్లాలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతి వేగంతో వచ్చిన ట్రక్కు ఎదురుగా వస్తున్న కారును ఢీకొన్న ఘటనలో ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. జిల్లా ఎస్పీ గౌరవ్ గ్రోవర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని బహ్రాయిచ్ జిల్లాలో గురువారం ఉదయం వేగంగా వస్తున్న ట్రక్కు ఒక ఎస్‌యూవీ వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎస్‌యూవీ కారులో ప్రయాణిస్తున్న వారిలో ఆరుగురు మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్ర గాయాల పాలయ్యారు. మరణించిన వారిలో ధర్మేంద్ర(45), వీరేంద్ర(55), సురేష్(45), ఆశిష్(12), రాంబాబు(19), కారు డ్రైవర్ అర్మాన్(35)లు ఉన్నారు. కాగా సురేష్, ఆశిష్‌లు తండ్రీ, కొడుకులు కావడం గమనార్హం. బాధితులు వివాహ వేడుకకు హాజరయ్యేందుకు వెళ్తుండగా ట్రక్కు ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. గాయాల పాలైన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు పోలీసులు చెప్పారు. ప్రమాదానికి కారణమైన ట్రక్కు డ్రైవర్ అక్కడి నుంచి పరారవగా పోలీసులు ఆ వాహనాన్ని సీజ్ చేశారు. ఘటనపై విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఈశాన్యం మంటలకు కారకులెవరు?

హైదరాబాద్, డిసెంబర్ 13:పౌరసత్వ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఈశాన్య రాష్ట్రాల్లో నిరసనలు తారస్థాయికి చేరడంలో అర్థం లేదు. వివిధ ముస్లిం దేశాల్లో హింసకు గురై తన్ని తరిమి వేయబడ్డ హిందువులు శరణార్థులగా వచ్చిన సందర్భంలో వారిని మనం అక్కున చేర్చుకునే ప్రయత్నాన్ని అడ్డుకునే కుట్రలు చేయడం సరికాదు. పౌరసత్వ బిల్లు ద్వారా తలదాచుకోవడానికి వచ్చిన హిందువులకు దేశ పౌరసత్వం కల్పించడం ఒక్కటే పౌరసత్వ చట్టం ఉద్దేశం. ఇది స్పష్టంగా కళ్లముందు కనిపిస్తోంది. హిందువులు వివిధ దేశాల్లో ఎంత నరకయాతనకు గురవుతున్నారో ఈ రాజకీయ పార్టీలకు తెలియంది కాదు. అంతెందుకు కాశ్మీర్‌లో ఇంతకాలం లక్షలాదిగా హిందువులు ఊచకోతకు గురయ్యారు. కాంగ్రెస్ తదితర రాజకీయ పార్టీలు ఏనాడూ వారిగురించి మాట్లాడలేదు. అక్కడ మతమార్పిడుల గురించి చర్చించలేదు. అలాగే శరణార్థులగా వచ్చిన హిందువులను దేశ పౌరులుగా గుర్తించాలన్న ఆలోచన చేయలేదు. ఇవాళ బిజెపి చేస్తున్న ఓ మంచి ప్రయత్నాన్ని అడ్డుకోలేక ఈశాన్యంలో కాంగ్రెస్ తదితర పార్టీలు హింసను ఎగదోయడం ఎంతవరకు సబబో ఆలోచించాలి. 370 ఆర్టికల్ రద్దు, ట్రిపుల్ తలాక్ చట్టం తీసుకుని రావడం, అయోధ్యపై సుప్రీం తీర్పుతో వ్యవహారం సద్దుమణగడంతో తమకు రాజకీయ మనుగడ లేదన్న భావనలో విపక్షాలు ఉన్నాయి. అందుకే కాంగ్రెస్ తదితర ప్రాంతీయ పార్టీలు మంటల్లో చలికాచుకునే ప్రయత్నంలో ఉన్నాయి. ఇలాంటి రాజకీయ కుట్రలను తుదముట్టించాలి. ప్రజలు కూడా పౌరసత్వ బిల్లు ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోకుండా ఆందోళనలకు దిగడం సరికాదు. ఆందోళనల పేరుతో మన ఆస్తులను మనమే ధ్వంసం చేసుకోవడం అవివేకం తప్ప మరోటి కాదు. అసోంలో గౌహతితోపాటు పలు జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల విధ్వంసంతో రాష్ట్రం రణరంగంగా మారింది. పోలీసు కాల్పుల్లో ఇద్దరు మరణించారు. డిబ్రూగఢ్‌లో సీఎం సర్బానంద సోనోవాల్ ఇంటిపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. ఇద్దరు మంత్రులు, ఇద్దరు ఎమ్మెల్యేలు, పలువురు ఆరెస్సెస్ నేతల ఇండ్లు, అసోం డీజీపీ కాన్వాయ్‌పై దాడులు జరిగాయి. ఇదంతా చూస్తుంటే కావాలని ఓ వర్గాన్ని టార్గెట్ చేసుకుని చేస్తున్న ప్రయత్నంగా చూడాలి. ప్రజలుగా వారు కావాలని ఇలా చేస్తున్నారని అనుకోవడానికి లేదు. వారి వెనక ఎవరో ఉండి ప్రేరేపిస్తే తప్ప ప్రజలు ఇంతగా బరితెగించరు. ఇకపోతే ఆందోళనకారులు రెండు రైల్వేస్టేషన్లకు నిప్పుపెట్టడంతో త్రిపుర, అసోంలో రైళ్లను రద్దుచేశారు. మేఘాలయలోనూ విధ్వంసం కొనసాగింది. అసోంలో ఇంటర్నెట్ సేవల నిలిపివేతను మరో 48 గంటలు పొడిగించగా.. మేఘాలయలో రెండురోజులపాటు నిషేధం విధించారు. ఈశాన్య రాష్ట్రాలకు విమాన సేవలు కూడా రద్దయ్యాయి. మరోవైపు గురువారం రాత్రి పౌరసత్వ బిల్లుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదముద్ర వేశారు. నిజానికి ఈ బిల్లుతో అసోంలో ఎందుకు ఆందోళన చేస్తున్నారో దేశ ప్రజలకు అర్థంకావడం లేదు. అసోం ప్రజల సంస్కృతికి ఎలాంటి ప్రమాదం ఉండదని ప్రధాని మోదీ హామీ ఇచ్చినా ప్రజలు ఆందోళనకు దిగడంలో అర్థం లేదు. వేలాది మంది ఆందోళనకారులు రోడ్ల మీదికి వచ్చారు. టైర్లు కాల్చుతూ,ప్రజా,పోలీసు వాహనాలను ధ్వంసం చేస్తూ, పోలీసులపైకి రాళ్లు రువ్వుతూ వీరంగం సృష్టించడం దారుణం కాక మరోటి కాదు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆందోళనకారులు రాళ్లు, ఇటుకలు రువ్వడంతో భద్రతా సిబ్బంది లాఠీచార్జీ, కాల్పులు జరిపారు. వారిలో ఇద్దరు మరణించడం విషాదంగా చూడాలి. ధర్నాలు ర్యాలీలూ దహనాలకూ కాల్పులకూ దారితీస్తున్నాయి. కొత్త పౌరసత్వ చట్టంతో మీ ప్రయోజనాలకు ఏ ముప్పువాటిల్లదనీ, రానివ్వననీ స్వయంగా ప్రధాని హామీ ఇచ్చినా ఈశాన్యంలో ఎందుకు హింస చెలరేగుతుందో గమనించాలి. దీనివెనక ఎలాంటి కుట్రలు ఉన్నాయో ఆలోచించాలి.

దేశానికి ఒక కొత్తదిశానిర్దేశం చేస్తున్న దశలో ఇప్పుడు పౌరసత్వ చట్టం, రేపు దేశవ్యాప్త ఎన్నార్సీ రాబోతుందన్న విషయాన్ని గమనించిన విపక్ష పార్టీలు ప్రజల్లో విషబీజం నాటేయత్నాల్లో ఉన్నారు. ఇంతకాలం అధికారం అనుభవించిన వారికి ఇది జీర్ణించుకోలేని విషయంగా మారింది. ఇలాగే చరిత్రాత్మక నిర్ణయాలతో బిజెపి ముందుకు పోతే తాము మళ్లీ అధికారంలోకి రామన్న భావనలో ఉన్నారు. అలాగే భయం పట్టుకుంది. పౌరసత్వ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా దేశవిభజనకు సంబంధించి వాస్తవాలను హోంమంత్రి దేశం ముందుంచారు. కాంగ్రెస్‌ను తప్పుబడుతూ, మతపరమైన ఆ మహాపాపం కారణంగానే ఈ చట్టం అవసరపడిందన్న వాదనను అమిత్ షా చేశారు. ఈ చట్టం ఆవశ్యకతను చర్చించి, తన్ని తరిమి వేయపబడ్డ హిందువులను అక్కున చేర్చుకోవడం ఎలా అన్నది చర్చించడంలో విపక్షాలు విఫలమయ్యారు. భారత్ నుంచి విడిపడ్డ పాక్, బంగ్లాలో హిందువుల పరిస్థితిని చర్చించి ఉంటే వారి నిబద్ధతపై అనుమానాలు వచ్చేవి కావు. కానీ వారికి అలాంటి ఉద్దేశ్యం లేదు. ఇక్కడ మైనార్టీ ముస్లిం ఓట్లను గంపగుత్తగా కొల్లగొట్టే ప్రయత్నంలో విపక్ష కాంగ్రెస్ తదితర పార్టీలు ఉన్నాయి. వారికి ఓటు రాజకీయాలు తప్ప మరోటి లేదు. వారసత్వ రాజకీయాల్లో మునిగితేలుతున్న కాంగ్రెస్ పార్టీకి రాహుల్‌ను గద్దెమీద కూర్చోబెట్టే ప్రయత్నం తప్ప మరో లక్ష్యం లేదు. దేశ ప్రయోజనాలు, ప్రజల ఆకాంక్షలు పట్టవు. ఇలాంటి పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వారి కుట్రలో పడి హింసారాజకీయాలకు దూరంగా ఉండాలి.

నగర పారిశుద్ధ్యం కోసం మంచి ప్రయత్నం

ప్రైవేటీకరణతో బాగుపడనున్నచెత్త నిర్వహణ

హైదరాబాద్,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ నగరంలో ఎంతగా చర్యలు తీసుకున్నాప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చినా చెత్త నిర్వహణలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. అలాగే రోడ్ల నిర్వహణ కూడా మరీ అధ్వాన్నంగా ఉన్నాయి. ఈ దశలో చర్యలకు పురపాలకశాఖ మంత్రి కెటి రామారావు చిత్తశుద్ధితో ప్రయ త్నాలు మొదలు పెట్టారు. నగరాన్ని సుందరంగా ఉంచే క్రమంలో హైదరాబాద్ బ్రాండ్‌ను పెంచేందుకు యత్నాలు చేస్తున్నారు. ప్రధానంగా చెత్త నిర్వహణ, రోడ్ల నిర్వహణ సక్రమంగా ఉంటే ప్రజలకు కూడా స్వాంతన చేకూరుతుంది. ఇందుకు అనుగుణంగా రోడ్ల నిర్వహణను ప్రైవేటీకరణకు అప్పగించాలని నిర్ణయించారు. దీంతో రానున్న రోజుల్లో నగరరోడ్లు బాగుపడుతాయన్న నమ్మకం ఏర్పడింది. అలాగే నగర చెత్తనిర్వహణ అధ్వాన్నంగా ఉంది. స్వయంగా మేయర్ బొంతు రామ్మోహన్ కూడా చెత్త నిర్వహణపై ఆగ్రహంగా ఉన్నారు. దీంతో దీనిని కూడా ప్రైవేటీకరణ చేయడం ద్వారా నగరాన్ని స్వచ్ఛంగా ఉంచాలన్న సంకల్పంతో ఉన్నారు. అందుకే జీహెచ్ఎంసీలో నిర్వహణ పనుల ప్రైవేటీకరణ దిశగా వ్యూహాత్మక అడుగులు పడుతున్నాయి. నచ్చిన సంస్థలకు బాధ్యతలు అప్పజెప్పేందుకు పక్కా ప్లాన్ అమలు చేస్తున్నారు. ప్రయోగాత్మకం, లాభం లేకుండా అంటూ మొదట పనులు అప్పగిస్తున్న అధికారులు అనంతరం పూర్తి కాంట్రా క్ట్ ఆ సంస్థకే ఇచ్చేలా ప్రణాళికా బద్ధంగా వ్యహరిస్తున్నారు. పర్యాటక ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పనుల అప్పగింత కూడా ఇందులో భాగమే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే 709కి.మీల మేర రహదారుల నిర్మాణం, ఆ మార్గాల్లో పారిశుధ్య నిర్వహణ, వరద నీటి డ్రెయిన్ల క్లీనింగ్ పనులు ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టిన జీహెచ్ఎంసీ... పరిసరాల పరిశుభ్రత, పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యమంటూ టూరిస్ట్ ప్లేస్‌లలో పారిశుధ్య నిర్వహణను ప్రభుత్వేతర ఏజెన్సీలకు అప్పగిస్తోంది. ప్రతిపాదనకు సబ్ కమిటీ ఆమోదం తెలిపిన నేపథ్యంలో గురువారం జరిగిన స్టాండింగ్

కమిటీలో తుది నిర్ణయం తీసుకున్నారు. నగరంలోని చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, మక్కా మసీద్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను రెండు నెలల కాల వ్యవధికి ఇక్కోరా కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు అప్పగించనున్నారు. చార్మినార్ వద్ద ఇప్పటికే నిర్వహణ పనులు మొదలైనట్టు చెబుతున్నారు. రెండు నెలలకు ఆ సంస్థకు రూ.29.05 లక్షలు చెల్లించనున్నారు. పౌరులకు టాయిలెట్ల సదుపాయం కల్పించడంలో భాగంగా ప్రధాన రహదారులపై లూ-కెఫేలు ఏర్పాటుచేసిన ఇక్కోరా గ్రూపునకే పారిశుధ్య నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తున్నారు. జీహెచ్ఎంసీలో 15 ఏళ్లకు పైబడి వినియోగిస్తున్న డంపర్ ప్లేసర్లు, పాడైన డంపర్ బిన్ల స్థానంలో అ÷-దదె వాహనాలు, బిన్‌లు వినియోగించాలని నిర్ణయించారు. 35 ఆర్ఎఫ్‌సీలు, 48 కంప్యాక్టర్ బిన్స్‌ను ఏడాది కాలానికి తీసుకునేందుకు కమిటీ ఆమోదం తెలిపింది. పనితీరు ఆధారంగా ఏడాది అనంతరం మరో రెండేళ్ల పొడిగింపుపై నిర్ణయం తీసుకోవాలని సభ్యులు పేర్కొన్నారు. జీహెచ్ఎంసీలో పని చేస్తున్న 26,500 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఈపీఎఫ్, ఈఎ?సఐ ఖాతాల్లో జమ, మినహాయింపుల రికార్డులను మూడేళ్లపాటు మెయింటెన్ చేసేందుకు సింగిల్ ప్యాకేజీ కింద టెండర్ నోటిఫికేషన్ ప్రకటించాలి. ఆర్మీ వెల్ఫేర్ ప్లేస్‌మెంట్ ఆర్గనైజేషన్ ద్వారా ఎక్స్ సర్వీస్‌మెన్‌లను తీసుకోనున్నారు. ÷జెనేకరణ విభాగంలో ఇద్దరు లైసెన్స్‌డ్ సర్వేయర్లు, ఒక సివిల్ ఇంజనీర్, ఒక సర్వే ఇన్‌స్పెక్టర్‌ను అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఏడాది కాలానికి తీసుకోవాలి. మొత్తంగా ప్రయత్నం ఫలిస్తే మంచిది.నగరం పరిశుద్ధంగా ఉంటే అంతకన్నా మంచి ప్రయత్నం ఉండదు.

మలుపు తిరగనున్న దిశ ఎన్‌కౌంటర్ వ్యవహారం

సుప్రీం ధర్మాసనం తీసుకున్ననిర్ణయంతో సర్వత్రా ఉత్కంఠ

న్యూఢిల్లీ,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): దశ అత్యాచార ఘటనలో హైదరాబాద్ ఎన్‌కౌంటర్లో నలుగురు దుర్మార్గులు హతమవడంతో ఇప్పుడు వ్యవహారం సుప్రీం కోర్టుకు చేరడం, సుప్రీం విచారణ కమిటీని నియమించడంతో కేసు వ్యవహారం ఎలాంటి మలుపులు తిరగనుందో అన్న భావన ప్రజల్లో కలుగుతోంది. దిశ అత్యాచార ఘటన వేరు... నలుగురు నిందితుల కాల్చివేత వేరంటూ సుప్రీం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారడంతో పాటు ఎన్‌కౌంటర్‌పై త్రిసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులిచ్చింది. హైదరాబాద్‌లో జరిగినది పోలీసు తీర్పా లేక వాస్తవమా? అన్నది ఆ కమిషన్ ఆరు నెలల్లో తేల్చాలి. ఏడాది పాలన పూర్తి చేసుకున్న కేసీఆర్ ప్రభుత్వంపై విచారణ సమయంలో చీఫ్ జస్టిస్ బోబ్డే సంధించిన వాగ్బాణాలు మౌలికమైన ప్రశ్నలనేకం లేవనెత్తుతున్నాయి. నేరన్యాయ శిక్షా వ్యవస్థను కాచి వడబోసిన దిగ్గజాలను ఈ కమిషన్‌లో సభ్యుల్ని చేయడంతో కేసు ఏ మలుపు తిరుగుతుందోనన్నది అత్యంత ఆసక్తికరంగా మారింది. నిజానికి దిశ ఘటన తరవాత ఎన్‌కౌంటర్ జరగ్గానే ప్రజలంతా హర్షించారు. అయితే ఈ ఘటనను న్యాయవ్యవస్థ అంగీకరించదు. ఇది నిజమైన ఎన్‌కౌంటరా లేక కావాలని చేసిందా అన్నది నిగ్గుతేల్చాన్న ప్రయత్నంలో ఇప్పుడు సుప్రీం ఉంది. అందుకే దిశ హత్యాచారం కేసు నిందితుల ఎన్‌కౌంటర్ ఘటనపై సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. ఎన్‌కౌంటర్‌కు దారి తీసిన పరిస్థితులతో పాటు ఘటనకు సంబంధించిన అన్ని అంశాలపైనా విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వీఎస్ సిర్పుర్కర్ నేతృత్వంలో త్రిసభ్య కమిషన్‌ను నియమించింది. బాంబే హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రేఖా ప్రకాశ్ సోండుర్ బల్దోటా, సీబీఐ మాజీ డైరెక్టర్ డీఆర్ కార్తికేయన్ ఈ కమిషన్‌లో సభ్యులుగా ఉంటారని ప్రకటించింది. దేశవ్యాప్తంగా తీవ్

మార్షల్స్ అడ్డగింతపై..
అసెంబ్లీలో మాటల యుద్ధం

- తమను కావాలనే మార్షల్స్ అడ్డుకున్నారన్న టీడీపీ
- వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- చంద్రబాబే మార్షల్స్‌పై దుర్భాషలాడుతూ.. నెట్టేశారు
- సభలో వీడియోలు ప్రదర్శించిన ప్రభుత్వం
- బాబు క్షమాపణలు చెప్పాలని వైసీపీ సభ్యుల పట్టు
- తనను అవమానించారు.. దానికేం చెబుతారు?
- వైసీపీ సభ్యుల తీరుపై చంద్రబాబు ఎదురుదాడి
- చంద్రబాబు, టీడీపీ సభ్యులపై చర్యలు స్పీకర్ కే వదిలేసిన వైసీపీ
- ఘర్షణలో ఉన్న బయటివ్యక్తులపై క్రిమినల్ కేసులు

– ఆదేశించిన స్పీకర్ తమ్మినేని సీతారాం

అమరావతి, డిసెంబర్13(ఆర్ఎన్ఎ) : ఏపీ అసెంబ్లీలో మార్షల్స్‌తో ప్రతిపక్ష నేత చంద్రబాబు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వాగ్వాదానికి దిగిన ఘటనపై శుక్రవారం దుమారం రేగింది. సభలో వైసీపీ – టీడీపీ మధ్య మాటల తూటాలు పేలాయి. ఇరు పార్టీల ఎమ్మెల్యేలు ఒకరిపైమరొకరు విమర్శలు చేసుకున్నారు. చివరికి ఈ అంశంపై స్పీకర్ తమ్మినేని సీతారాం కలగజేసుకున్నారు. బయట వ్యక్తులు టీడీపీ ర్యాలీలో పాల్గొనడంపై స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బయటి వ్యక్తుల్ని గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. బయటి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్పీకర్ ఆదేశించారు. శుక్రవారం సభ ప్రారంభం కాగానే మార్షల్స్ పట్ల టీడీపీ నేతలు దురుసుగా ప్రవర్తించారని మంత్రి పేర్ని నాని అన్నారు. గురువారం టీడీపీ సభ్యుల తీరు బాధ కలిగించిందని చెప్పారు. టీడీపీ సభ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై స్పందించిన టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. తాను జైలుకెళ్లి చిప్పకూడు తినలేదని అన్నారు. చార్జీషీట్ లో ఏ1 ముద్దాయిగా లేనని, 16నెలలు జైలులో ఉండలేదని తెలిపారు. శాసనసభ్యులను గేట్ దగ్గర అడ్డోరోలుగా అడ్డుకున్నారని అన్నారు. మార్షల్స్ టీడీపీ సభ్యుల పట్ల దుర్మార్గంగా వ్యవహరించారని మండిపడ్డారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసినటువంటి చంద్రబాబును గేట్ బయట ఆపారని, చీఫ్ మార్షల్స్ చేతులతో ఎట్లా నలిపేస్తారని ప్రశ్నించారు. తమను గేటు దగ్గర 40 నిమిషాల పాటు అడ్డుకునే అవసరమేంటని ప్రశ్నించారు. పేర్నినాని ఆయనకు కావాల్సిన ఫొటోలను గ్రాఫిక్స్ చేసి, ఎడిట్ చేసి చూపిస్తున్నారని తెలిపారు. దీనిపై స్పందించిన కొడాలి నాని మాట్లాడుతూ.. చంద్రబాబు పందికొక్కులాగా టీడీపీ పార్టీలోకి వచ్చి పార్టీ వ్యవస్థలన్నింటినీ నాశనం చేశారనీ మండిపడ్డారు. కానీ సీఎం జగన్ అలాకాదని, వ్యక్తిగా ప్రజల్లోకి వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి.. వ్యవస్థల్ని రూపొందించారనీ అన్నారు.

చంద్రబాబు అసెంబ్లీలోకి వచ్చేందుకు ప్రత్యేకమైన మార్గం ఉందని, కానీ చంద్రబాబు కావాలని వివాదం చేయటానికి వేరే దారిలో వచ్చి మార్షల్స్ తమపై దాడికి యత్నించారని అనటం సరికాదని అన్నారు. అసెంబ్లీ సభ్యులు కానివారు లోపలికి వచ్చేందుకు యత్నించారనీ అందుకే మార్షల్స్ అడ్డుకున్నారని.. అంతే తప్ప చంద్రబాబుని లోపలికిరాకుండా ఎందుకు అడ్డుకుంటారని ప్రశ్నించారు. లోపలికి వచ్చి సమయంలో మార్షల్స్ ను చంద్రబాబు ఆయన కుమారుడు లోకేశ్ నానా దుర్భాషలాడరని, వారిపై దాడికి కూడా చేయటమే కాకుండా ఎదురు దాడికి దిగుతున్నారని ఆరోపించారు.

సోనియా గాంధీని జగన్ ఎదిరించటం వల్లనే జగన్ పై కేసులు పెట్టి జైల్లోవేశారని కాని చంద్రబాబు సోనియాను, రాహుల్ ను పొగడటం వల్లనే బైట ఉన్నారని అన్నారు. టీడీపీ నేతలు చంద్రబాబు మెప్పుకోసం తాపత్రాయపడుతు ఆయన ఎలా చెబితే అలా చేస్తున్నారనీ, టీడీపీ నేతలు డ్రామాలాడుతున్నారంటూ నాని మండిపడ్డారు. దీంతో టీడీపీ సభ్యులు మాట్లాడుతూ.. తమను సభలోకి రాకుండా మార్షల్స్ అడ్డుకున్నారని, కావాలనే అడ్డగించారని ఈ వ్యవహారం జరిగిందని అన్నారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం.. గురువారం ఘర్షణ తాలుకూ వీడియోలను సభలో ప్రదర్శించింది. అయిన టీడీపీ సభ్యులు మార్షల్స్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. తప్పు చేసినట్లు వీడియోలో కనిపిస్తున్నా టీడీపీ సభ్యుల్లో పశ్చాత్తాపమే లేదని అన్నారు. నిన్నటి ఘటన అసెంబ్లీ, రాష్ట్ర ప్రజలపై దాడిగా భావిస్తున్నామని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వారిపై కఠినచర్యలు తీసుకోవాలని మంత్రి బుగ్గన సభాపతికి సూచించారు. కిటికీలు లేకుండా అసెంబ్లీ భవనాన్ని గత ప్రభుత్వం నిర్మించిందని, ప్రపంచస్థాయిలో అసెంబ్లీని గొప్పగా నిర్మించిందని మంత్రి బుగ్గన ఎద్దేవా చేశారు. చంద్రబాబు, ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాడానికి తమకు ఎలాంటి ఇబ్బంది లేదని, అసెంబ్లీకి చంద్రబాబు, ఎమ్మెల్యేలతో పాటు కార్యకర్తలు కూడా వచ్చారని, కార్యకర్తలను మార్షల్స్ ఆపడంతో టీడీపీ ఎమ్మెల్యేలు రచ్చ చేశారన్నారు. ఎమ్మెల్యేల భద్రత కోసమే మార్షల్స్ తనిఖీలు చేస్తారని, టీడీపీ హయాంలోనే ఈ నిబంధనలు తీసుకొచ్చారని.. వాళ్లే రూల్స్ పాటించకుండా.. మార్షల్స్‌ను దూషిస్తూ తోసేశారని మంత్రి బుగ్గన ఆరోపించారు. అనంతరం సీఎం జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేత చంద్రబాబు రూల్స్ బ్రేక్ చేశారని, ఎమ్మెల్యేలుకాని వారిని కూడా అసెంబ్లీ లోపలికి తీసుకొచ్చే ప్రయత్నం చేశారని ఆరోపించింది. ఈ క్రమంలోనే మార్షల్స్ వారిని అడ్డుకోవటం జరిగిందన్నారు. ఇందులో మార్షల్స్ తప్పేమీ లేదన్నారు. తప్పంతా టీడీపీ నేతలదే అని జగన్ అన్నారు. తప్పు చేయడమే కాకుండా అసెంబ్లీ ఉద్యోగులపై దౌర్జన్యం చేశారని మండిపడ్డారు.

చంద్రబాబు ఎంత దారుణంగా ప్రవర్తించారో చెప్పడానికి ఈ వీడియోలు నిదర్శనం అని సీఎం జగన్ అన్నారు. గేట్ నెంబర్ 2 నుంచి చంద్రబాబు ప్రవేశించాలని, కానీ రూల్స్ కు విరుద్ధంగా మరో గేటు నుంచి అసెంబ్లీలోకి రావాలని చూశారని, అందుకే మార్షల్స్ వారిని అడ్డుకున్నారని సీఎం వివరించారు. చంద్రబాబు.. ఓ ప్రభుత్వ ఉద్యోగిని పట్టుకుని బాస్టర్డ్ అన్నారని, అది దారుణమైన తిట్టు అని జగన్ అన్నారు. లోకేష్.. నాలుగు అడుగులు ముందుకేసి ఓ అసెంబ్లీ ఉద్యోగి గొంతు పట్టుకున్నారని చెప్పారు. ప్రతిపక్ష నేత వ్యవహరించాల్సిన తీరు ఇదేనా అని సీఎం జగన్ ప్రశ్నించారు. ప్రత్యేక గేటు నుంచి రాకుండా చంద్రబాబు ఊరేగింపుగా వచ్చారని, ఎమ్మెల్యేలు కాని వారిని కూడా లోపలికి తీసుకొచ్చే ప్రయత్నం చేశారని అన్నారు. ఎవరు ఎమ్మెల్యేలో ఎవరు కాదో తెలియకనే మార్షల్స్ వారిని అడ్డుకున్నారని సీఎం తెలిపారు. టీడీపీ నేతలు తప్పు చేయడమే కాకుండా అడ్డుకున్న మార్షల్స్ ను ఇష్టారీతిన దుర్భాషలాడారని, దాడికి పాల్పడ్డారని సీఎం జగన్ చెప్పారు. అనంతరం అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. అటు మార్షల్స్‌తో చంద్రబాబు అనుచితంగా మాట్లాడారన్నది వాస్తవమని స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. బాబు అనకూడని మాట అన్నారని.. పశ్చాత్తాపం వ్యక్తం చేస్తే గౌరవం ఉంటుందన్నారు.

దీనిపై స్పందించిన చంద్రబాబు తనను అసెంబ్లీ గేటు దగ్గర అవమానించారని, దీనిపై ఎవరు విచారం వ్యక్తం చేస్తారని ప్రశ్నించారు. ముందు తనకు జరిగిన విచారం వ్యక్తం చేస్తే, తాను విచారం వ్యక్తం చేస్తానన్నారు. చంద్రబాబు సమాధానంపై స్పందించిన శాసనసభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి. గురువారం ఘటనపై చర్యలు స్పీకర్‌దే తుది నిర్ణయమన్నారు. స్పీకర్‌కే నిర్ణయాన్ని వదిలేస్తూ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై వైసీపీ సభ్యులు కూడా ప్రసంగించారు. చంద్రబాబు క్షమాపణలు చెప్పాల్సిందేనని, లేకపోతే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతూ.. బయట వ్యక్తులు టీడీపీ ర్యాలీలో పాల్గొనడంపై స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బయటి వ్యక్తుల్ని గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. బయటి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్పీకర్ ఆదేశించారు.

సింగిల్‌విండో ద్వారా సినిమా షూటింగ్ అనుమతులు

ఆన్‌లైన్ టికెటింగ్ విధానంతో అధిక ధరలకు కళ్లెం
ఎఫ్‌డిసి ద్వారా చేపట్టాలని మంత్రి తలసాని ఆదేశం

హైదరాబాద్,డిసెంబర్ 13 (ఆర్ ఎన్ఎ): సింగిల్‌విండో విధానంలో సినిమా షూటింగ్‌లకు అనుమతులు ఇచ్చేందుకు అవసరమైనచర్యలు తీసుకోవాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. గురువారం చలనచిత్రరంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈనందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ సినిమా షూటింగ్‌ల అనుమతుల కోసం వివిధ శాఖల అధికారుల చుట్టూ రోజుల తరబడి తరగాల్సి వస్తోందని, దీంతో ఎంతో సమయం వృధా అవుతోందని అన్నారు. నిర్మాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎఫ్‌డీసీ నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుందన్నారు. వారం రోజుల్లో సింగిల్‌విండో విధానంలో సినిమా షూటింగ్‌లకు అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే షూటింగ్‌ల నిర్వహణకు అవసరమైనసమాచారాన్ని కొన్నిశాఖలు అందజేశాయన్నారు. మరికొన్నిశాఖలు ఇవ్వాల్సి ఉందన్నారు. వీలైనంత త్వరగా ఆయా శాఖల సమాచారం సేకరించాలని ఆదేశించారు.

÷ాష్ట్రంలో సుమారు 600 ధియేటర్లు ఉన్నాయని, వీటిలో ఎఫ్‌డిసి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ టికెటింగ్ విధానాన్ని కూడా వీలైనంత త్వరగా అమలుచేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తలసాని వెల్లడించారు. ఆన్‌లైన్ టికెటింగ్ విధానంతో అధిక ధరలకు టికెట్‌ల విక్రయాలను నియంత్రించ వచ్చని అన్నారు. ఇది నిర్మాతకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ విధానం వల్ల ఎఫ్‌డీసీకి కూడా ఆదాయం వస్తుందని మంత్రి తెలిపారు. అదే విధంగా ఆర్టీసీ బస్టాండ్‌లలో మినీ ధియేటర్ల నిర్మాణానికి కూడా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎఫ్‌డీసీ సీఈవో కిషోర్‌బాబు, తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు మురళీమోహన్, కార్యదర్శి సునీల్‌నారంగ్, రాజ్‌తాడ్ల, నిర్మాతలు సి.కళ్యాణ్, ఠాగూర్ మధు, సుధాకర్‌రెడ్డి, అభిషేక్‌తదితరులు పాల్గొన్నారు. అలాగే హోంశాఖ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సెక్రటరీసునీల్‌శర్మ, న్యాయశాఖ కార్యదర్శి సంతోష్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎఫ్‌డిసి అధికారులు, పలువురు సినీ ఎగ్జిబిటర్లు, నిర్మాతలు పాల్గొన్నారు

జీఎస్టీ నిధులు విడుదల చేయాలని కోరాం: నామా

న్యూఢిల్లీ,డిసెంబర్ 13(ఆర్ఎన్ఎ): కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను టీఆర్ఎస్ ఎంపీలు ఢిల్లీలో కలిసి జీఎస్టీ బకాయిలు, రాష్ట్రానికి రావాల్సిన నిధులతో పాటు తదితర అంశాలపై చర్చించారు. జీఎస్టీ బకాయిలు త్వరగా విడుదల చేయాలని ఎంపీలు కేంద్ర మంత్రిని కోరారు. కేంద్ర మంత్రిని కలిసిన అనంతరం ఎంపీ నామా నాగేశ్వర్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై సీఎం కేసీఆర్ లేఖను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు అందజేశామని ఎంపీ తెలిపారు. ఐజీఎస్టీ నిధులు రూ. 4,531 కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరాం. విభజన చట్టం ప్రకారం వెనుకబడిన ప్రాంతాలకు రూ. 450 కోట్లు రావాలి. స్థానిక సంస్థలకు రూ. 312 కోట్లు రావాల్సి ఉంది. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయకు నిధులు ఇవ్వాలని నీతి ఆయోగ్ చెప్పింది. మిషన్ భగీరథకు రూ. 19,205 కోట్లు, కాకతీయకు రూ. 5 వేల కోట్లు అడిగాం. గిరిజన యూనివర్సిటీకి రూ. 450 కోట్లు విడుదల చేయాలని కోరాం. నిధుల ఆలస్య ప్రభావం రాష్ట్ర అభివృద్ధి పనులపై పడుతోంది. ఇతర పార్టీల ఎంపీలు కూడా నిధులు వచ్చేలా సహకరించాలి అని ఎంపీ నామా నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు.

రిజర్వేషన్ల పొడిగింపునకు సమర్థన

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల పొడిగింపు సవరణ బిల్లుకు టీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు రాజ్యసభలో ఎంపీ బండ ప్రకాశ్ ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ, ఎస్టీలకు రిజర్వేషన్లపై శాశ్వత పరిష్కారం అవసరమన్నారు. సమగ్రమైన అధ్యయనం చేసి రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోవాలన్నారు. ఆర్టికల్ 334లో పేర్కొన్న ఆంగ్లో ఇండియన్లపై కేంద్రం వివరణ ఇవ్వాలన్నారు. రిజర్వేషన్లపై అధ్యయనం చేయాలని కేంద్రాన్ని కోరారు.

తెలంగాణలో పెరిగిన ధాన్యం దిగుబడి

సజావుగా ధాన్యం కొనుగోళ్లు
ఇప్పటికే 23లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
పౌరసరఫరాల సంస్థ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్ 13(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు లక్ష్యానికి మించి సాగుతున్నాయని పౌరసరఫరాల సంస్థ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పంటల దిగుబడి భారీగా రావడంతో కొనుగోళ్లు కూడా పెరిగాయన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటి వరకు 3547 కొనుగోలు కేంద్రాల ద్వారా 4.16 లక్షల మంది రైతుల నుంచి కనీస మద్దతు ధరకు రూ. 4200 కోట్ల విలువ చేసే 23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు ధాన్యం విక్రయించడంలో రైతాంగానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందుగానే పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ధాన్యం రవాణాలో ఎలాంటి జాప్యం లేకుండా ఏరోజుకారోజు ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరుగుతోంది. కొనుగోలు చేసిన దానిలో 22.14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడం జరిగింది. ఈ వివరాలను రైస్ మిల్లర్లు ఓపీఎంఎస్ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేసిన వెంటనే రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులను ఆన్‌లైన్ ద్వారా నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన నిధులను పౌరసరఫరాల సంస్థకు సమకూర్చింది. చెల్లింపుల్లో జాప్యం లేకుండా, రైతుల కొనుగోలు వివరాల నమోదు, రైస్ మిల్లర్ల అక్నాలెడ్జ్‌మెంట్‌లో జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. రైతులకు నష్టం జరిగే విధంగా నాణ్యత పేరుతో తరుగు తీయకుండా చూడాలని, ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షిస్తున్న జాయింట్ కలెక్టర్లను, డీసీఎస్ఓలను, జిల్లా మేనేజర్‌లు, ఆర్‌డీఓలు, తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులనకు ఆదేశించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఈ విషయంలో రైతులు కూడా ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి గన్నీ సమస్య లేదని, రైతులకు అవసరమైన సుతిలీ దారం సమకూర్చాలని, తూకం విషయంలో జాగ్రత్తలు పహించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు నిజామాబాద్‌లో 3.82 లక్షల మెట్రిక్ టన్నులు (ఎల్ఎంటీలు), కామారెడ్డి – 2.85 (ఎల్ఎంటీలు), జగిత్యాల – 2.10 (ఎల్ఎంటీలు), నల్గొండ – 1.90 (ఎల్ఎంటీలు), యాదాద్రి – 1.78 (ఎల్ఎంటీలు), కరీంనగర్ – 1.55 (ఎల్ఎంటీలు)..లలో అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. పంటకు కనీస గిట్టుబాటు ధర ఖచ్చితంగా లభిస్తుందన్న భరోసాతో రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. దీంతో రైతులకు అందుబాటులో ఉండే విధంగా పౌరసరఫరాల సంస్థ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.

మిల్లర్ల నుంచి గన్నీ సంచుల వెంటనే తీసుకోవాలన్నారు. మిల్లర్ల నుంచి గన్నీ సంచులు తిరిగి వెనక్కి తీసుకునే విషయంలో అధికారులు మరింత చురుగ్గా వ్యవహరించాలి. సకాలంలో మిల్లర్ల నుండి గోనె సంచులు వెనక్కి తీసుకోకపోవడం వల్ల పౌరసరఫరాల సంస్థకు ఆర్థికంగా భారమవుతోందనీ, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సీజన్ ముగిసిన వెంటనే మిల్లర్ల నుంచి సంచులను వెనక్కి తీసుకోవాలనీ, అలాగే పెండింగ్‌లో ఉన్న గన్నీ సంచుల లెక్కలను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.

తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా లోగోను ఆవిష్కరించిన మంత్రి నిరంజన్ రెడ్డి. చిత్రంలో వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారథి తదితరులు ఉన్నారు.

ఉల్లి కొరత రాకుండా తగిన చర్యలు

సబ్సిడీపై ఉల్లి విత్తనాల సరఫరా
తెలంగాణలో రైతులకు అందగాఉంటాం
వ్యాపారులు కృత్రిమ కొరతతోనే ధరలపెరుగుదల
–విత్తన రైతుల సదస్సులో మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్ 13(ఆర్ ఎన్ఎ): తెలంగాణ రాష్ట్రంలో ఇక ఉల్లి కొరత రాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఈమేరకు అన్ని విత్తనాల మాదిరిగానే ఉల్లి విత్తనాలు సబ్సిడీపై ఇచ్చి రైతులకు మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనేలా ప్రయత్నాలు చేస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

ఇతర రాష్ట్రాల వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి ఉల్లిధరలు పెరగడానికి కారణమవుతున్నారని ఆయన తెలిపారు. గురువారం నగరంలో జరిగిన విత్తన రైతుల సదస్సులో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో ఉల్లికొరత రాకుండా కార్యాచరణ రూపొందిస్తున్నామని స్పష్టంచేశారు. సముద్ర మట్టానికి 15మీటర్ల దిగువన ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నా నెదర్లాండ్స్‌లో రైతులు సాగులో రాణిస్తున్నారని అన్నారు. 40 వేల రకాల పూలు పండిస్తున్నారు. ప్రపంచానికి సరఫరా చేస్తున్నారని అన్నారు. అన్నిఅనుకూలతలు ఉన్న తెలంగాణ రైతులు కూడా విత్తనోత్పత్తి పై దృష్టిసారించాలని అన్నారు. తెలంగాణ రైతు ఆర్థికంగా పటిష్టంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని అన్నారు. విత్తన రైతులు మూలధనం పెంచుకుని ఇతర రాష్ట్రాలలో సాగుతీరును పరిశీలించే విజ్ఞాన యాత్రలకు వెళ్లాలని అన్నారు. జిల్లాల వారీగా నిరంతరం సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు .రాష్ట్రంలో విత్తన పంటలను ఎక్కువగా పండిస్తూ తెలంగాణ బ్రాండ్‌గా నిలవాలని నిరంజన్‌రెడ్డి అన్నారు. విత్తనోత్పత్తికి తెలంగాణ ఎంతో నుకూలమైన ప్రదేశంగా పేరుందన్నారు. తెలంగాణ విత్తన సీడ్‌కు దేశంలో ఎక్కువ డిమాండ్ ఉందన్నారు. తెలంగాణలో సముద్రతీరం లేనందున విత్తనం తేమ మూలంగా పాడయ్యే అవకాశం లేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విత్తనోత్పత్తి చేపడితే రైతులు అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని ఆయన అన్నారు. గురువారం విత్తన రైతుల వార్షిక సదుస్సుకు హాజరైన మంత్రి నిరంజన్‌రెడ్డితెలంగాణ విత్తన లోగోను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్‌లో పోటీని తట్టుకునే విధంగా నాణ్యమైన విత్తనాన్ని మనం పండించాలన్నారు. తెలంగాణలో విత్తన గోదాముల సామర్థ్యం, ల్యాబ్‌ల సామర్థ్యం పెంచుతు న్నామని అన్నారు. తెలంగాణలో పత్తి తర్వాత అత్యధికంగా పండించే పంట వరి అని అన్నారు. ఉత్తర తెలంగాణలో దక్షణ తెలంగాణలో పంటల దిగుబడి, నేలల సామర్థ్యంలో తేడా ఉందన్నారు. అందుకే ముఖ్యమం త్రి కేసీఆర్ పంట కాలనీలను ప్రోత్సహిస్తున్నారని మంత్రి తెలిపారు. ఏ ప్రాంతంలో ఏ పంట పండుతుందో దానిని రైతులు సాగుచేసేలా ప్రోత్సహిస్తున్నామరని అన్నారు. మొక్కజొన్న సాగుపై కూడా రైతులు దృష్టిసారించాలని మంత్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. మొక్కజొన్న కొరతతో రాష్ట్రంలో పౌల్ట్రి రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. ఏం చేస్తే పౌల్ట్రి నిలదొక్కుకుంటుందో చూడాలని సీఎం కేసీఆర్ మంత్రివర్గ ఉప సంఘం వేశారని తెలిపారు. సాంప్రదాయ పంటలే కాకుండా ఆవాలు,ధనియాలు, జిలకర, మెంతులు వంటి మసాలా దినుసుల పంటలూ వేయాలని రైతులకు విజ్ఞప్తిచేశారు

తమిళనాడులో విషాదం

– ముగ్గురు పిల్లలతో సహా దంపతులు మృతి

చెన్నై, డిసెంబర్13(ఆర్ఎన్ఎ) : ఆర్థిక ఇబ్బందులు ఓ కుటుంబాన్ని బలి తీసుకున్నాయి. ఆన్‌లైన్ లాటరీ టిక్కెట్లు కొనుగోలు చేయడాన్ని వ్యసనంగా మార్చుకుని అప్పుల పాలైన ఓ వ్యక్తి భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తమిళనాడులోని విల్లుపురం సమీపంలో గల స్లిధదెరికరా ప్రాంతానికి చెందిన అరుల్ ఆభరణాల వ్యాపారం చేస్తుంటాడు. అతడికి భార్య శివకామి, పిల్లలు ప్రియదర్శిని(5), యువస్థి(3), భారతి(3) ఉన్నారు. వ్యాపారంలో నష్టాల కారణంగా అరుల్ అప్పుల పాలయ్యాడు. వాటిని తీర్చడంకోసం ఇంటినిసైతం అమ్మేశాడు. తక్కువ సంపాదనతో కుటుంబాన్ని నడుపుకుంటూ వస్తున్న అరుల్ సులభంగా డబ్బు సంపాదించాలన్న ఆశతో లాటరీ టిక్కెట్లు కొనడం ప్రారంభించాడు. వచ్చే సంపాదనలో ఎక్కువ భాగం వాటికే వెచ్చించేవాడు. దీంతో మరింతగా అప్పుల్లో కూరుకుపోయాడు. దీంతో మానసిక వేదనకు గురై కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ముగ్గురు పిల్లలు, భార్యకు సెనైడ్ కలిపిన ఆహారం తినిపించి తాను కూడా తిన్నాడు. ఆత్మహత్యకు ముందు సెల్ఫీ వీడియో తీసిన అరుల్ దాన్ని విశ్వకర్మ ట్రేడ్ యూనియన్ మెంబర్స్ గ్రూప్‌లో షేర్ చేశాడు. దీంతో కంగారుపడిన కొందరు వెంటనే అరుల్ నివాసానికి చేరుకున్నారు. తలుపులు పగలగొట్టి లోనికి వెళ్లి చూడగా ఐదుగురు విగతజీవులుగా పడివున్నారు. దీంతో వారు వెంటనే విల్లుపురం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకోవడంతో పట్టణంగా తీవ్ర విషాదం నెలకొంది.

జగన్ సర్కార్‌కు షాక్..!

– ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులేయటంపై హైకోర్టు ఆగ్రహం
– నివేదిక ఇవ్వాలని గుంటూరు కలెక్టర్‌కు ఆదేశం

అమరావతి, డిసెంబర్13(ఆర్ఎన్ఎ) : ఏపీ హైకోర్టు ఏపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ భవనాలకు వైసీపీ రంగులు వేయడాన్ని తప్పుబట్టింది. పదిరోజుల్లో నివేదిక ఇవ్వాలని గుంటూరు జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. గుంటూరు జిల్లా వట్టి చెరుకూరు మండలం పల్లపాడు పంచాయతీ ఆఫీసుకు వైసీపీ జెండా రంగులు వేయడంపై హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. విచారణలో ప్రభుత్వ భవనాలకు పార్టీ రంగులు ఎలా వేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ భవనాలకు పార్టీల రంగులు వేయడం సరికాదని, ఆ నిర్ణయాన్ని తప్పుబట్టింది. ప్రభుత్వ భవనాలకు గతంలో కూడా రంగులు వేశారని ప్రభుత్వ తరపు లాయర్ ప్రస్తావించగా.. ఎవరైనా సరే ప్రభుత్వ భవనాలకు రంగులు వేయొద్దని సీరియస్‌గా స్పందించింది. పల్లపాడు పంచాయతీకి పార్టీ రంగులు వేయడంపై కలెక్టర్ పదిరోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. పది రోజుల నివేదిక వచ్చాక పూర్తిస్థాయి విచారణ జరిపి ఆదేశాలు ఇస్తామని హైకోర్టు తెలిపింది. పంచాయతీ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలకు వైసీపీ రంగుల వేయడంపై ఓ వ్యక్తి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ప్రభుత్వ సొమ్ముతో పార్టీ రంగులు వేయడం ఏంటని ప్రశ

మహిళలకు వరంగా కళ్యాణలక్ష్మి
అర్హులందరికి పథకం అమలు: ఎమ్మెల్యే

భద్రాద్రి కొత్తగూడెం,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో మహిళల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి పథకం పేదలకు వరం.. అని ఎమ్మెల్యే అన్నారు. నిరుపేద లబ్దిదారు కుటుంబాలకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గర్భిణులకు కేసీఆర్ కిట్టు, ఒంటరి, వితంతు మహిళకు పింఛన్లు, ముస్లిం మహిళల కోసం షాదీముభారక్ వంటి తదితర పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతున్నదన్నారు. కల్యాణలక్ష్మి పథకం కింద వచ్చిన దరఖాస్తులు పరిశీలించి సాయం అందచేస్తున్నామని అన్నారు.

పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వరమని అన్నారు. ఇల్లు లేకుండా ప్రజలు ఇబ్బందులు పడొద్దని భావించిన కేసీఆర్ ఈ పథకంను రూపకల్పన చేసి అమలు చేస్తున్నారన్నారు. ఏ ఒక్కరు అదైర్యపడొద్దని, అర్హులైన అందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.

శం కుస్థాపన చేసిన గ్రామాల్లో ఇళ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. సీమాంధ్ర కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇళ్లను అమ్ము కునే నీచ సంస్కృతి ఉండేదని, ఇందిరమ్మ ఇళ్ల పథకం పేర ఎన్ని అక్రమాలు జరిగాయో ప్రతీ ఒక్కరికి తెలుసని ఎమ్మెల్యే అన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తి అయ్యాక గ్రామసభను నిర్వహించి అర్హులందరినీ గుర్తించి ఇస్తామని అన్నారు. నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

మేడారంకు మొదలైన భక్తుల రాక
రోజురోజుకూ పెరుగుతున్న భక్తులు

ములుగు,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): ఆదివాసీ గిరిజన దైవాలైన మేడారం సమ్మక్క-సారక్కలను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జాతర జరుగనున్నా ఇప్పటి నుంచే వనదేవతలను దర్శించుకునేందుకు భక్తులు తరలివస్తున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా పక్క రాష్ట్రాలైన ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒరిస్సా తదితర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవార్ల సన్నిధికి తరలివస్తున్నారని అధికారులు తెలిపారు. మొదటగా జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం వాగు ఒడ్డున గల జంపన్నగద్దెకు, నాగులమ్మల గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అనంతరం గద్దెల వద్దకు చేరుకుని సమ్మక్క-సారక్క, గోవిందరాజు, పగిడిద్దరాజుల గద్దెలపై పసుపు, కుంకుమ, ఎత్తుబెల్లం, నూతన వస్త్రాలు, పూలు, పండ్లు సమర్పించి గిరిజన సంప్రదాయ పద్ధతులలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేపట్టారు. తల్లుల మొక్కులకు అనుగుణంగా యాట పోతులు, కోళ్లు సమర్పించారు. చిలుకల గుట్ట, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్ తది తర ప్రాంతాల్లో చెట్లకింద కుటుంబ సమేతంగా విందు భోజనాలు చేస్తున్నారు. ఇప్పట్టికే అక్కడ దుకాణాలు వెలిశాయి. అన్ని వస్తువులు దొరుకుతున్నాయి. దీంతో వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు.

టెన్త్‌లో ఉత్తమ ఫలితాలకు కృషి
టీచర్లకు దిశా నిర్దేశం చేస్తున్న డిఇవో

కామారెడ్డి,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఉత్తీర్ణత శాతం పెంచే దిశగా కృషి చేస్తున్నామని జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు అన్నారు. ఈ ఏడాది పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా అన్ని పాఠశాలలకు దిశా నిర్దేశం చేస్తున్నట్లు వివరించారు. ఇందుకు అనుగుణంగాఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ఫలితాల సాధనకు గాను ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని అన్నారు. విద్యార్థులకు పరీక్షలకు సంసిద్ధులను చేయాలన్నారు. పదో తరగతిలో ప్రతి స్జబెక్టులో విద్యార్థులు సాధించిన మార్కులు, ఆయా స్జబెక్టులకు చెందిన ఉపాధ్యాయులు పరిశీలించాలని అన్నారు. వెనకబడిన వారికి మరింత తర్ఫీదు ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని అన్నారు. పరీక్షల సందర్భంగా విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరైతే ఇబ్బందిపడాల్సి వస్తుందనే విషయాన్ని విద్యార్థులకు వివరించాలని జిల్లా విద్యాధికారి సూచించారు. పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు, వెనుకబడిన స్జబెక్టులను గుర్తించి ఆయా స్జబెక్టులకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇచ్చే విధంగా సూచనలు చేస్తున్నామన్నారు.

సిద్ధరామయ్యకు సీఎం యెడియూరప్ప పరామర్శ

కర్నాటక కాంగ్రెస్ నేత సిద్ధరామయ్యను ఆస్పత్రిలో పరామర్శించిన సిఎం యెడ్యూరప్ప.

బెంగళూరు, డిసెంబర్ 13: కర్ణాటక మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిద్ధరామయ్యకు ఛాతిలో నొప్పి రావడంతో బుధవారం ఆస్పత్రిలో చేరారు. ఈ క్రమంలో సిద్ధరామయ్య చికిత్స పొందుతున్న ఆస్పత్రికి సీఎం యెడియూరప్ప గురువారం వెళ్లారు. సిద్ధరామయ్యను పరామర్శించిన యెడియూరప్ప ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సీఎం యెడియూరప్ప వెంట మంత్రులు కేఎస్ ఈశ్వరప్ప, బస్వరాజా బొమ్మై ఉన్నారు.తన తండ్రి సిద్ధరామయ్య గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నారని కుమారుడు యతింద్ర సిద్ధరామయ్య స్పష్టం చేశారు. డాక్టర్ రమేశ్ నేతృత్వంలోని వైద్య బృందం తన తండ్రిని పరీక్షిస్తుందని చెప్పారు. గుండెకు రక్తప్రసరణ సరిగా జరగడం లేదని వైద్యులు చెప్పినట్లు యతింద్ర పేర్కొన్నారు. డాక్టర్ల సలహా మేరకు సిద్ధరామయ్యకు ఆంజియోప్లాస్టి చేయిస్తున్నామని యతింద్ర తెలిపారు.

రైతు రుణాల్లో ఉదారంగా ఉండాలి
బ్యాంకర్లకు మంత్రి ప్రశాంత్ రెడ్డి హితవు

నిజామాబాద్,డిసెంబర్13 (ఆంఎన్ఎ): రైతులకు ఇచ్చే వ్యవసాయ రుణాల విషయంలో బ్యాంకర్లు అలసత్వం వహించవద్దని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లాస్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ... పంట రుణాల విషయంలో లక్ష్యాలను చేరుకోని బ్యాంకర్లపై అసంతృప్తి వ్యక్తి చేశారు. వ్యవసాయ రుణాలు సత్వరం మంజూరు చేసి రైతులకు బ్యాకర్లు సహకరించాలని హితవు పలికారు. రైతులకు రుణాలు ఇవ్వడంలో బ్యాంకర్లు ఉదారంగా ఉండాలన్నారు. వారు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోక పోవడం సరికాదన్నారు. అలాగే రుణ ప్రణాళికను పక్కాగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ దాదన్న గారి విఠల్‌రావు, ఎమ్మెల్సీలు ఆకుల సుజాత, వీజీగౌడ్, కలెక్టర్ రామ్మోహన్‌రావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పార్లమెంట్ దాడిలో అమరజవాన్లకు నివాళి

న్యూఢిల్లీ,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): 2001లో పార్లమెంట్ దాడి ఘటనలో ప్రాణాలు కోల్పోయిన అమరజవాన్లకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని మోదీ నివాళులర్పించారు. పార్లమెంట్ ఆవరణలోని స్మారక స్థూపం వద్ద ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, హోంశాఖ మంత్రి అమిత్‌షా, మాజీ ప్రధాని మన్మోహన్, కాంగ్రెస్ నేత గులాంనబీ ఆజాద్‌తోపాటు పలువురు నేతలు అమరజవాన్లకు నివాళులర్పించారు. 13 ఏళ్ల క్రితం లష్కరే యీ తాయిబా, జేషే ఈ హ్మద్ తీవ్రవాదులు పార్లమెంట్ కాంప్లెక్స్‌పై జరిపిన దాడిలో ఐదుగురు ఢిల్లీ పోలీస్ అధికారులు, సీఆర్పీఎఫ్ మహిళా జవాన్, పార్లమెంట్ వార్డు సిబ్బంది సహా జర్నలిస్టు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత ఐదుగురు తీవ్రవాదులను భద్రతాదళాలు హతమార్చాయి.

మల్లన్న మూలవిరాట్టుకు అలంకరణ
16 నుంచి 21 వరకు దర్శనాల నిలిపివేత

సిద్దిపేట,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): కొమురవెల్లి మల్లన్న మూలవిరాట్టు దర్శనాన్ని ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు నిలిపివేస్తున్న ఆలయ డిప్యుటీ కమిషనర్ టంకశాల వెంకటేశ్ తెలిపారు. స్వామి వారి ఆలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న స్వామి వారి కల్యాణోత్సవం సందర్భంగా స్వామి వారి మూలవిరాట్టుకు పంచరంగుల అలంకరణ కోసం దర్శనం నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 22న ఉదయం 6గంటల నుంచి స్వామి వారి మూలవిరాట్టు పునఃదర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. స్వామి వారి మూలవిరాట్టు దర్శనం నిలిపివేసిన తేదీలో స్వామి వారి ఉత్సహావిగ్రహాల దర్శనం, పూజ కార్యక్రమాలు ఉంటాయన్నారు. అన్ని జిల్లాలకు చెందిన భక్తులు గమనించాలని కోరారు. ఆయనతో ఏఈవో రావుల సుదర్శన్, సూపరింటెండెంట్ నీల శేఖర్, ప్రధానార్చకుడు మహదేవుని మల్లికార్జున్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

మద్యం నిషేధించే వరకు పోరాటం సాగిస్తాం
- బీజేపీ నేత డీకే అరుణ

హైదరాబాద్, డిసెంబర్13(ఆర్ఎన్ఎ) : రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయని బీజేపీ నాయకురాలు, మాజీ మంత్రి డీకే అరుణ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మద్యపానాన్ని నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్కు వద్ద డీకే అరుణ చేపట్టిన బీజేపీ మహిళా సంకల్ప దీక్ష రెండో రోజు శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం మత్తులో మహిళలపై జరుగుతున్న అకృత్యాలు ఆగాలంటే రాష్ట్రంలో మద్యపానాన్ని నిషేధించాలని డిమాండ్ చేశారు. మద్యాన్ని నిషేధించే వరకు దశల వారీగా తమ పోరాటం కొనసాగిస్తామని డీకే అరుణ స్పష్టం చేశారు. బంగారు తెలంగాణగా మారుస్తానని అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చారని మండిపడ్డారు. భవిష్యత్తులో ఏ తల్లి కడుపుకోతకు మద్యం కారణం కాకూడదన్నారు. సీఎం కేసీఆర్ సామాజిక బాధ్యతను గుర్తెరిగి మద్యాన్ని నిషేధించాలని డిమాండ్ చేశారు. రాజకీయ ప్రయోజనాలకోసం దీక్ష చేయడంలేదని చెప్పారు. మహిళలపై అత్యాచారాలు, హత్యలను నిరోధించేందుకే తాము సంకల్ప దీక్ష చేపట్టామన్నారు. ఈ దీక్షతో.. తమ ఉద్యమం ఆగదన్నారు. మద్య నిషేధం కోరుతూ ఉద్యమాన్ని మరింత తీవ్రం చేస్తామని అన్నారు. గ్రామాల్లో బెల్టు షాపులను మూసివేయాలని ఆమె డిమాండ్ చేశారు.

పన్నుల వసూళ్లపై లక్ష్యాలు సాధించాలి
అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

వరంగల్,డిసెంబర్ 13(ఆర్ఎన్ఎ): ప్రభుత్వ శాఖల ద్వారా వివిధ రకాల పనులను చెల్లించని పన్ను ఎగవేతదారుల నుండి నిర్దేశించిన మొత్తాన్ని యుద్ధ ప్రాతిపదికన వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ అధికారులను ఆదేశించారు గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన ఆయా శాఖల జిల్లా అధికారులతో పన్నుల ఎగవేతపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పన్నుల ఎగవేతదారులకు ముందుగా నోటీసులు జారీ చేసి స్పందించని పక్షంలో ప్రభుత్వం నిర్దేశిరచిన ప్రకారంగా వారి పై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ , మునిసిపాలిటీ , మైనింగ్ వాణిజ్య పన్నుల శాఖ దేవాదాయ శాఖ ఇతరత్రా శాఖలలో గల పన్ను ఎగవేత దారుల నుండి సంభందిత శాఖల అధికారులు నిర్దేశించిన ప్రకారంగా వసూలు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఒక్కొక్క శాఖకు జిల్లా కలెక్టర్ లక్ష్యాన్ని నిర్దేశిరచారు రెవెన్యూ శాఖ ద్వారా నాలా ఇతరత్ర పన్నులు 50 లక్షలు వసూలు చేయాలని ఆర్డీవోను ఆదేశించారు. దేవాదాయ శాఖ ద్వారా 20 లక్షలు మున్సిపాలిటీ ద్వారా ట్రేడింగ్ లైసెన్స్ యాల్ అర్ యస్ ద్వారా 20 లక్షలు మైనింగ్ సేస్ ద్వారా 10 లక్షలు వసూలు చేయాలని సంభందిత శాఖ అధికారులను ఆదేశించారు ఈ సమావేశం లో అర్ డి ఓ వెంక రెడ్డి ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

లారీ కిందపడి వ్యక్తి ఆత్మహత్య

తిరుమల,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): తిరుమలలో గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం 5:30గంటల సమయంలో శ్రీవారి ఆలయంలో స్వామి వారి కైంకర్యాల కోసం పాలను తీసుకొచ్చే లారీ వచ్చింది. అనంతరం లారీ తిరిగి వెళుతున్న సమయంలో అకస్మాత్తుగా ఓ వ్యక్తి లారీ వెనుక చక్రాల కింద పడ్డాడు.

అతని మీదుగా లారీ చక్రాలు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అక్కడే ఉన్న సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని మొదట తిరుమలలోని అశ్విని ఆస్పత్రికి తీసుకెళ్లి, అనంతరం తిరుపతిలోని ఎస్వీ వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడు తమిళనాడు వానిగా అనుమానిస్తున్నారు. ఆత్మహత్యపై తిరుమల వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ఫోర్బ్స్ జాబితాలో కేంద్ర మంత్రి
- 34వ స్థానంలో నిలిచిన నిర్మల సీతారామన్
- మరో ముగ్గురి భారతీయ మహిళలకు జాబితాలో చోటు

న్యూఢిల్లీ, డిసెంబర్13(ఆర్ఎన్ఎ) : ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన మహిళల జాబితాలో దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చోటు దక్కించుకున్నారు. తొలి 100 శక్తివంతమైన మహిళల జాబితాను ఫోర్బ్స్ విడుదల చేసింది. దీనిలో సీతారామన్‌తోపాటు హెచ్‌సీఎల్ సీఈవో రోష్ని నాడార్ మల్హోత్రా, బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజూందార్ షా కూడా స్థానం దక్కించుకొన్నారు. ఈ జాబితా తొలిస్థానంలో జర్మనీ ఛాన్స్‌లర్ ఏంజెలా మెర్కల్ ఉండగా.. ఆమె తర్వాత యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ అధిపతి క్రిస్టియానో లగార్డే ఉన్నారు. మూడో స్థానాన్ని అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసీ దక్కించుకొన్నారు. ఇక మన పొరుగుదేశమైన బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా 29వ స్థానంలో ఉండటం విశేషం. ఈ జాబితాలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు 34వ స్థానం లభించింది. భారత్ తరపున ఈ ఏడాది అత్యుత్తమ స్థానం అదే. ఫోర్బ్స్ జాబితాలోకి రావడం సీతారామన్‌కు ఇదే తొలిసారి. భారత్‌కు పూర్తిస్థాయి తొలి మహిళా ఆర్థిక మంత్రిగా ఆమె ఖ్యాతి గడించారు. గతంలో ఆమె రక్షణశాఖ బాధ్యతలు కూడా నిర్వహించారు. ఆమె తర్వాతి స్థానంలో హెచ్‌సీఎల్ కార్పొరేషన్ సీఈవో రోష్ని నాడర్ మల్హోత్ర 54వ స్థానంలో ఉన్నారు. కంపెనీ వ్యూహాత్మక నిర్ణయాల్లో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. దీంతోపాటు ఆమె కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబుల్ కమిటీ ఛైర్‌పర్సన్, శివ్‌నాడార్ ఫౌండేషన్ ట్రస్టీగా వ్యవహరిస్తున్నారు. ఈ సంస్థలు దేశంలోని విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నాయి. బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజూందార్ షా 65 ర్యాంకులో ఉన్నారు. దేశంలోనే అతిపెద్ద బయో ఫార్మస్యూటికల్ కంపెనీని ప్రారంభించి విజయవంతంగా నిర్వహిస్తున్నారు. మజూందార్ షా నేతృత్వంలో కంపెనీ పరిశోధనలకు అవసరమైన సౌకర్యాల కల్పన, ప్రతిభావంతులను ప్రోత్సహించి బయోటెక్ విభాగంలో పరిశోధనను ప్రోత్సహిస్తున్నారు. వీరుకాకుండా ఈ జాబితాలో మిలిందా గేట్స్(6), ఐబీఎం సీఈవో గిన్నీ రొమెట్టీ(9), ఫేస్‌బుక్ సీఈవో షెర్లీ శాండ్‌బర్గ(18), న్యూజిలాండ్ ప్రధాని జెసిండా అ÷-డ్గం÷ర్న్ (38), అమెరికా అధ్యక్షుడి సలహాదారు ఇవాంక ట్రంప్(42), గాయకురాలు రిహాన్న(61), బియాంక (66), టేలర్ స్విఫ్ట్(71), టెన్నిస్ క్రీడాకారిణి సెరీనా విలియమ్స్(81), పర్యావరణ ఉద్యమకారిణి గ్రేటా థెన్‌బర్గ్(100)కు స్థానం దక్కింది.

కేసీఆర్ ఆవుతోలు కప్పుకున్న పులి
- బంగారు తెలంగాణ అని బకాయిల తెలంగాణగా మార్చారు
- మంత్రులు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారు
- కేంద్రం తెలంగాణకు 2.10లక్షల ఇళ్లకు దబ్బిలిచ్చింది
- టీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 30వేల ఇళ్లు కూడా కట్టలేదు
- ఢిల్లీలో కాళ్లు.. హైదరాబాద్‌లో కన్నీళ్లా..?
- పౌరసత్వ బిల్లుకు వ్యతిరేకంగా ఎందుకు ఓటేశారో తెరాస చెప్పాలి
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్

హైదరాబాద్,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): అప్పులు, అవినీతి రాష్ట్రంగా తెలంగాణ మారిందని బీజేపీ నేత లక్ష్మణ్ విమర్శించారు.

శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేసీఆర్ ఆవు తోలు కప్పుకున్న పులి అని విమర్శించారు. మంత్రులు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి హామీని కేసీఆర్ విస్మరించారని అన్నారు. రైతు రుణమాఫీ జరగలేదని, రైతుబంధు పథకానికి ప్రభుత్వం రూ.900 కోట్లు బకాయి పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు 2.10 లక్షల ఇళ్లకు డబ్బులిస్తే.. టీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 30వేల ఇళ్లు కూడా కట్టలేదని లక్ష్మణ్ విమర్శించారు. రైల్వేలైన్ల అభివృద్ధికి రాష్ట్రం వాటా చెల్లించడం లేదన్నారు. పౌరసత్వ సవరణ బిల్లును టీఆర్ఎస్ ఎంపీలు ఎందుకు వ్యతిరేకించారో సీఎం కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్ అధ్యక్షుడు ఇమ్రాన్‌ఖాన్ మాటలకు.. కేసీఆర్ వ్యాఖ్యలకు పెద్దగా తేడా ఏమీ లేదంటూ లక్ష్మణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పుల, అవినీతి తెలంగాణగా మార్చారని లక్ష్మణ్ విమర్శించారు. ఆర్థికమంత్రి ప్రమేయం లేకుండానే సీఎం సమీక్షలు చేస్తున్నారని ఆరోపించారు. 30 మంది ఆర్టీసీ కార్మికులు చనిపోయినంత వరకు సీఎం స్పందించలేదని లక్ష్మణ్ మండిపడ్డారు. రాష్ట్రంలో పసిపిల్లల నుంచి వృద్ధుల వరకు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అంగన్‌వాడీలకు నిధులు ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. అంగన్‌వాడీలను మూసివేయాలని ప్రభుత్వం చూస్తోందని, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ఇంతవరకు పీఆర్సీ, ఐఆర్ ప్రకటించలేదు. కేంద్రం ఇచ్చిన ఎరువులను కూడా పక్కదారి పట్టించారని అన్నారు. రైతులను పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లక్ష్మణ్ అన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని, దిశ, సమత, మానస ఘటనలే ఫ్రెండ్లీ పోలీస్ ఎక్కడుందో ప్రశ్నిస్తున్నాయని లక్ష్మణ్ అన్నారు. కేవలం మద్యం ద్వారానే ప్రభుత్వానికి రూ.20వేల కోట్ల ఆదాయం వస్తోందని చెప్పారు. తెరాస నాయకులు ఢిల్లీలో కాళ్లు.. హైదరాబాద్‌లో కన్నీళ్లు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. హరితహారం పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నారని మండిపడ్డారు. ఎన్ని మొక్కలు నాటారు? ఎన్ని బతికాయో శ్వేతపత్రం విడుదల చేయాలని లక్ష్మణ్ అన్నారు. పౌరసత్వ బిల్లుకు వ్యతిరేకంగా ఎందుకు ఓటు వేశారో తెరాస చెప్పాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

గ్రామాల అభివృద్ధికి
ప్రభుత్వం పెద్దపీట

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గ్రామాలకు ట్రాక్టర్ల పంపిణీ కార్యక్రమాన్ని పూజలు చేసి ప్రారంభించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

- ప్రజలంతా ఐక్యంగా పల్లెల అభివృద్ధికి కృషిచేయాలి
- మంత్రి కొప్పుల ఈశ్వర్

కరీంనగర్, డిసెంబర్13(నేటినిజం ప్రతినిధి) : గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని, గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటం ద్వారానే రాష్ట్రం అభివృద్ధిలో నడుస్తుందని భావించే కేసీఆర్ లాంటి వ్యక్తి సీఎంగా కావటం మనందరి అదృష్టమని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి జ్యోతి వెలిగించి మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ పుట్ట మధుకర్, జిల్లా కలెక్టర్ శ్రీ దేవసేన, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జేసీ వనజాదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గ్రామాలను చక్కగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. పంచాయతీలు అభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల రూ.339కోట్లు విడుదల చేస్తున్నదని తెలిపారు. పంచాయతీలు బకాయి పడ్డ రూ.6వేల కోట్లను ప్రభుత్వం ఒకేసారి చెల్లించిందని, గ్రామ ప్రణాళికతో గ్రామాలు పచ్చదనం, పారిశుద్యంతో చక్కగా ఉన్నాయన్నారు. రోడ్లు, భవనాలు కడితేనే అభివృద్ధి కాదని, పరిసరాలను కూడా అభివృద్ధి చేసుకోవాలన్నారు. జనవరి 2వ తేదీ నుంచి పది రోజుల పాటు ప్లలె ప్రగతి కార్యక్రమం ఉంటుందని, ప్రతిరోజు గ్రామాల్లో పరిశుధ్యాన్ని మెరుగు పరుచుకోవాలని మంత్రి తెలిపారు. గ్రామ అభివృద్ధి ఒక్క సర్పంచ్ తోనే సాధ్యం కాదని, గ్రామ ప్రజల సహకారం సమష్టి కృషితోనే సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రజలంతా కలిసికట్టుకుంగా పనిచేయాలని, రాజకీయాలు, వరాలు వీడి ముందుకెళ్లి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని, అందుకు ప్రభుత్వ సహకారం అన్నివిధాల ఉంటుందని మంత్రి తెలిపారు.

ముఖ్యమంత్రులే ఇండియాను కాపాడాలి
పౌరసత్వ చట్టాన్ని వ్యతిరేకించాల్సిందే
వివిధ రాష్ట్రాల సిఎంలకు ట్విట్టర్ వేదికగా పికె పిలుపు

న్యూఢిల్లీ,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): వివాదాస్పద పౌరసత్వ సవరణ బిల్లుపై ఈశాన్యం అట్టుడుకుతుండగా, విపక్షాలుదీన్ని వ్యతిరేకిస్తున్న తరుణంలో వారికి మద్దతు లభించింది. దీనిపై ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జేడీయూ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ కిశోర్ కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీన్ని అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొంది చట్టం రూపు దాల్చడంతో.. ఇక దీని అమలును ఆపేందుకు చివరి ప్రయత్నం చేశారు. ఈ బిల్లును వ్యతిరేకించాలని, భారత ఆత్మను కాపాడండి అంటూ బీజేపీయేతర ముఖ్యమంత్రులకు ప్రశాంత్ కిశోర్ పిలుపునిచ్చారు. ట్విటర్